అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :49 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 11 -అక్టోంబర్- 2025


## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాపై

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశం



ఢిల్లీ : జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరిస్తామని కేంద్రం ఇచ్చిన హామీని త్వరగా అమలు చేయాలని విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక, రాజకీయ కార్యకర్త అహ్మద్ మాలిక్ పిటిషన్లు దాఖలు చేశారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ 2023 డిసెంబర్?లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా చేసిన హామీని పిటిషనర్ల తరఫు న్యాయవాది ప్రస్తావించారు. ఈ క్రమంలోనే పిటిషన్ల దాఖలుపై కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందించారు. ప్రస్తుతం రాష్ట్ర హెూదా పునరుద్ధరణకు సంబంధించి సంప్రదింపులు జరుగుతున్నాయని కోర్టుకు చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించామని, అక్కడ ప్రభుత్వం మనుగడలో ఉందని తెలిపారు. గత ఆరేళ్లుగా జమ్మూకశ్మీర్?లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇది చాలా ప్రత్యేకమైన సమస్య అని, ఇందుకోసం అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంత మంది వ్యక్తులు కేంద్రానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని

## నోబెల్ బహుమతి ప్రకటనకు ముందు రష్యా కీలక నిర్ణయం..



- ఈ పురస్కారం కోసం ట్రంప్ అభ్యర్థిత్వానికి మద్దతు ఇస్తున్నట్లు వెల్లడి
- బహుమతి ప్రకటనకు కొన్ని గంటల ముందు రష్యా కీలక ప్రకటన
- నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు రాకపోవచ్చని నిపుణుల అభిప్రాయం

## పేదింటి విద్యార్థిని చదువుకు

# అండగా నిలిచిన కవిత

- మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్‌లో ఆశ్రితకు సీటు
- ఆశ్రిత తండ్రి హఠాన్మరణం కారణంగా భారంగా మారిన ఫీజు చెల్లింపు
- విషయం తెలిసి తానే చూసుకుంటానని కవిత హామీ



హైదరాబాద్ : పేదింటి విద్యార్థిని చదువు కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అండగా నిలిచారు. ముషీరాబాద్‌కు చెందిన ఆశ్రితకు మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్‌లో సీటు లభించింది. అయితే, ఇటీవల ఆశ్రిత తండ్రి హఠాన్మరణం చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంది. ఆశ్రిత కాలేజీ ఫీజు చెల్లించడం ఆ కుటుంబానికి భారంగా మారింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కవిత దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కవిత, విద్యార్థిని కాలేజీ ఫీజు మొత్తాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ఆశ్రిత మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని ఆమె తల్లికి అందజేశారు.

## హైదరాబాద్‌లో భారీగా

# పెరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు



- సెప్టెంబర్‌లో రూ. 4,804 కోట్లకు చేరిన లావాదేవీల విలువ
- గతేడాదితో పోలిస్తే 70 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్ల విలువ
- కోటి రూపాయలు పైబడిన ఇళ్ల అమ్మకాల్లో 151 శాతం వృద్ధి
- ఖరీదైన ఇళ్ల కొనుగోళ్లకే నగరవాసుల ఆసక్తి
- రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే అత్యధిక రిజిస్ట్రేషన్లు

## భవిష్యత్తులో హైదరాబాద్ ఎలక్ట్రిక్ బస్సులే

# డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

- సీవరేజ్ ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.13,000 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.
- భవిష్యత్తులో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తాయని కీలక వ్యాఖ్యలు చేశారు.


2లో

హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ 15వ ప్రాపర్టీ షోను

## హైదరాబాద్ అభివృద్ధికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది..



- హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.
- ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
- భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని



## దేశ చరిత్రలో ఇదే తొలిసారి..


# హైకోర్టు స్టేపై ఆర్.కృష్ణయ్య మండిపాటు..

ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో స్టే ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు ఆర్.కృష్ణయ్య. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల నోరు కొట్టడమేనని.. నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏపీలో మరో భారీ అగ్ని ప్రమాదం - రూ. 500 కోట్ల ఆస్తి నష్టం

సింగరాయకొండ సమీపంలోని పొగాకు పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన అగ్నిమాపక సిబ్బంది



అమరావతి : ఇటీవల కాలంలో ఏపీలో అగ్ని ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయి. కొద్దిరోజుల క్రితం కోనసీమ జిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘటనను మరవకముందే మరో అగ్నిప్రమాదం వాటిల్లింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పరిశ్రమలో మంటలన్నీ వ్యాపించాయి. ఈ ఘటన ప్రకాశం జిల్లాలోని పొగాకు పరిశ్రమలో చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ సమీపంలోని పొగాకు పరిశ్రమలో భారీ ఎత్తున అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పరిశ్రమ మొత్తమంతా వ్యాపించాయి. మిగతా..2లో

## హైదరాబాద్?లో రూ.1 కోటి విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్న పోలీసులు

మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, కీసర పోలీసుల సంయుక్త ఆపరేషన్

7 కిలోల ఓపీఎం, 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్ స్వాధీనం

డ్రగ్స్ కేసుకు సంబంధించి ఒకరి అరెస్టు, మరో నిందితుడి కోసం గాలింపు



హైదరాబాద్ నగరంలో రాచకొండ పోలీసులు రూ. 1 కోటి విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, కీసర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 7 కిలోల ఓపీఎం, 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేయగా, మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

### డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్ బట్టబయలు

రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగిల్ టీమ్ మరో విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించింది. మిగతా..2లో

## ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి... నెల్లూరు

# ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు ఆశ్చర్యం!

- నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం
- 'నందగోకులం - సేవ్ ది బుల్' కార్యక్రమానికి శ్రీకారం
- నందగోకులం లైఫ్ స్కూల్‌కు ప్రారంభోత్సవం
- ధాన్యం నూకలతో ఇథనాల్ ఉత్పత్తి చేసే బయో ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన
- సమాజం వల్ల ఎదిగిన వారు తిరిగి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చిన చంద్రబాబు


2లో

అమరావతి :సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో ఎద్దుల శక్తితో విద్యుత్తును ఉత్పత్తి చేయడం తనను ఎంతగానో ఆశ్చర్యపరిచిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బొగ్గు, నీరు, సౌర, పవన విద్యుత్ గురించి విన్నాం కానీ, ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం దేశంలోనే ఇది మొదటిసారని ఆయన ప్రశంసించారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఆయన, విశ్వసముద్ర గ్రూప్ చేపట్టిన పలు వినూత్న ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. విశ్వసముద్ర గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'నందగోకులం

## ముంబై తరహాలో విశాఖ

# 15 ఏళ్లలో మహానగరాల్లో ఒకటిగా గుర్తింపు

- భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతోందన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని విశాఖపట్నం ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.
- 2028 నాటికి విశాఖలో వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయని వెల్లడి


వివరాలు 2లో..

అమరావతి : రాష్ట్రంలోని విశాఖపట్నం ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. కేబినెట్ సమావేశంలో అజెండా అంశాల తర్వాత మంత్రులతో వివిధ అంశాలపై సీఎం చర్చించారు. ఆమోదం పొందిన సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు తేల్చిచెప్పారు. అమరావతి సచివాలయంలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో వివిధ అంశాలపై చర్చించారు. పెట్టుబడులకు ఆమోదంతో పాటు సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలని తేల్చిచెప్పారు. కేబినెట్‌లో ఏఏ సంస్థకు ఆమోదం తెలుపుతున్నామో సంబంధిత శాఖ మంత్రి గ్రౌండ్ అయ్యేలా సమన్వయం చేసుకోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నప్పుడు

మొదటి పేజి తరువాయి

## హైదరాబాద్?లో రూ.1 కోటి విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్న పోలీసులు

నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించిన రూ. 3 కోట్ల హవాలా డబ్బును ముంబైలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేశారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగిల్ టీమ్ గుర్తించింది.

## నోబెల్ బహుమతి ప్రకటనకు ముందు రష్యా కీలక నిర్ణయం..

నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థిత్వాన్ని రష్యా సమర్థిస్తుందని క్రెమ్లిన్ ప్రకటించింది. ఈ మేరకు క్రెమ్లిన్ అధికారి యురి ఉషకోవ్ ప్రకటన చేశారని ప్రముఖ న్యూస్ ఏజెన్సీ టాస్ పేర్కొంది. తన చొరవతో ప్రపంచంలోని పలు దేశాల మధ్య జరుగుతోన్న యుద్ధాలు ఆగాయని ట్రంప్ పదేపదే ప్రకటించుకున్నారు. ఈ క్రమంలో నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ బహుమతి ప్రకటనకు కొన్ని గంటల ముందు రష్యా ఈ కీలక ప్రకటన చేసింది. ఈ పురస్కారం కోసం ట్రంప్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపింది. అయితే, నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు రాకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగింపునకు ప్రయత్నించినందుకు ట్రంప్‌పై రష్యా కృతజ్ఞతలు తెలిపింది. ఆయన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించగలిగితే కీవ్ నోబెల్‌కు నామినేట్ చేస్తుందని అన్నారు.

## దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. హైకోర్టు స్టేపై ఆర్.కృష్ణయ్య మండిపాటు..

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టే జీర్ణించుకోలేకపోతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎప్పుడూ స్టే ఇవ్వలేదు అని చెప్పారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల నోరు కొట్టడమేనని.. నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంటే ఇంత చిన్నచూపు, నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేసుకుంటూ వస్తుందని చెప్పారు. దీని వెనుక ఏదో కథ నడిచినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సాధారణంగా అమ్మకాలు నెమ్మదిగా సాగే పితృపక్షాల సమయంలోనూ రిజిస్ట్రేషన్ల జోరు తగ్గలేదు. సెప్టెంబర్ నెలలో నగరంలో జరిగిన గృహ రిజిస్ట్రేషన్ల విలువ ఏకంగా రూ. 4,804 కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. నివేదిక ప్రకారం, సెప్టెంబర్‌లో మొత్తం నివాస గృహాల రిజిస్ట్రేషన్లు గతేడాదితో పోలిస్తే 35 శాతం పెరిగాయి. ముఖ్యంగా, ఖరీదైన, విలాసవంతమైన ఇళ్ల కొనుగోలుకు నగరవాసులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని స్పష్టమైంది. కోటి రూపాయల కంటే ఎక్కువ విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏకంగా 151 శాతం పెరిగాయి. మొత్తం లావాదేవీల విలువలో ఈ ప్రీమియం ఇళ్ల వాటానే 53 శాతంగా ఉండటం గమనార్హం. అదేవిధంగా, మొత్తం రిజిస్ట్రేషన్లలో వీటి వాటా 22 శాతానికి చేరింది. ఈ సందర్భంగా నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ మాట్లాడుతూ, "హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్ తన వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. పితృపక్షాల వంటి ఆఫ్ సీజన్ లో కూడా రిజిస్ట్రేషన్లు భారీగా పెరగడం మార్కెట్ బలాన్ని సూచిస్తోంది. కొనుగోలుదారులు పెద్ద, ఖరీదైన ఇళ్ల వైపు ఆసక్తి చూపుతున్నారనడానికి ఈ గణాంకాలే నిదర్శనం" అని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయిన ఆస్తులలో అత్యధికంగా 67 శాతం ఇళ్లు 1,000 నుంచి 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి. 2,000 చదరపు అడుగుల కంటే పెద్ద ఇళ్ల వాటా కూడా గతేడాది 13 శాతం నుంచి ఈసారి 15 శాతానికి పెరిగింది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఈ రిజిస్ట్రేషన్లు జరిగాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 45 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 40 శాతం, హైదరాబాద్ జిల్లాలో 14 శాతం రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని నివేదిక వివరించింది.

## భవిష్యత్తులో హైదరాబాద్ ఎలక్ట్రిక్ బస్సులే: డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది పట్టణ అభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. సీవరేజ్ ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.13,000 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వేలంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందంటే, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అర్థమవుతుందని అన్నారు. సమ్మర్‌లో చిన్న సమస్య కూడా రావొద్దు.. విద్యుత్ డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా సరఫరా జరగాలి ఇతర ఏ నగరంలో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలోనే జరుగుతోందన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తాయని కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు కల్పించామన్నారు. విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలు.. నరెడ్కో ప్రతినిధులు తమ నిధులను విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో వినియోగించాలని సూచించారు. విల్లాలు, హై రైజ్ భవనాలకే పరిమితం కాకుండా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని అన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు.

## బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం,

తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు. అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు

## బిహార్ ఎన్నికల మొదటి దశ- నామినేషన్ పత్రాల దాఖలు ప్రారంభం

బిహార్? అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ- నామినేషన్ పత్రాల దాఖలు శుక్రవారం ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్? 17 వరకు అభ్యర్థులు తమ నామినేషన్? పత్రాలు దాఖలు చేయవచ్చని స్పష్టం చేశారు. ఆ తరువాతి రోజు నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుందని నోటిఫికేషన్?లో పేర్కొన్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 20 చివరి తేదీ అని తెలిపారు. అయితే మొదటి రోజు ఒక్క నామినేషనూ దాఖలు కాకపోవడం గమనార్హం. బిహార్?లో 121 స్థానాలకుగాను నవంబర్? 6న మొదటి రౌండ్ ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్ ప్రకారం, పట్నా, దర్భంగా, మాధేపురా, సహర్సా, ముజఫర్?పూర్?, గోపాల్?గంజ్?, సివాన్?, సరన్?, వైశాలి, సమస్తిపూర్?, బెగుసరాయ్?, అఖిసరాయ్?, ముంగేర్?, షేక్?పురా, నలంద, బక్సర్?, భోజ్?పూర్? జిల్లాల్లో ఈ మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి.

రెండో దశ పోలింగ్

బిహార్?లో ఈసారి కేవలం 2 దశల్లో పోలింగ్ పూర్తి చేయాలని ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. కనుక రెండో దశ పోలింగ్?ను నవంబర్? 11న మొత్తం 122 స్థానాలకుగాను నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు నవంబర్? 14న చేపడతారు. ప్రస్తుతం బిహార్?లో పాలక ఎన్?డీఏ, ప్రధాన ప్రతిపక్షం మహాగట్బంధన్?లు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. అయితే ఈ రెండు కూటములు ఇప్పటి వరకు తమ అభ్యర్థుల

# ఏపీలో మరో భారీ అగ్ని ప్రమాదం - రూ. 500 కోట్ల ఆస్తి నష్టం

మొదటి పేజి తరువాయి

హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బీకేటీ సంస్థ వద్ద జీపీఐ కంపెనీ అద్దెకు తీసుకుని ఈ పరిశ్రమను నడిపిస్తోంది. అగ్ని ప్రమాదంతో పెద్దఎత్తున మంటలు రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంతో సుమారు రూ.500 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఘటనాస్థలాన్ని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పరిశీలించారు. రెండు రోజుల క్రితం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలోని గణపతిగ్రాండ్ ఫైర్‌వర్క్స్? లో జరిగిన పేలుడులో ఎనిమిది మంది మృతి చెందారు. దీపావళి పండుగ కోసం బాణసంచా తయారు చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. గణపతిగ్రాండ్ ఫైర్ వర్క్స్‌లో తయారైన బాణసంచాను ఉమ్మడిగోదావరి జిల్లాలకు సరఫరా చేస్తుంటారు. మరికొన్నిరోజుల్లో



దీపావళి పండగ ఉండటంతో ఇక్కడ పెద్దఎత్తున తయారైన బాణసంచా నిల్వలు ఉన్నాయి. ఈ సమయంలోనే ఇక్కడ విషాదకర ఘటన చోటు చేసుకుంది. రాయవరంలో భారీ అగ్ని ప్రమాదం: రాయవరంలోని గణపత్రి గ్రాండ్ ఫైర్‌వర్క్స్‌లో మధ్యాహ్నం సమయంలో హఠాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతులు పరిశ్రమ యజమాని సత్తిబాబు, పాక అరుణ, చిట్టూరి శ్యామల, కుడుపూడి జ్యోతి, పెంకె శేషారత్నంగా గుర్తించారు. ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా కాకినాడ జీజీహెచ్?లో ముగ్గురికి, ప్రైవేట్? ఆస్పత్రిలో ఒకరికి చికిత్స అందిస్తున్నారు. వారిలో మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. అయితే మంటలు ఈ బాణసంచా కేంద్రంలోకి రావడానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. దీనికి షార్ట్?సర్క్యూట్ ఏమైనా కారణమై ఉంటుందా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదం వాటిల్లిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే పేలుడు సమయంలో 40 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. భారీ పేలుడు ధాటికి కుప్పకూలిన షెడ్డు గోడ గోడ శిథిలాల కింద మరికొందరు కార్మికులు ఉండొచ్చని సమాచారం.

# ముంబై తరహాలో విశాఖ 15 ఏళ్లలో మహానగరాల్లో ఒకటిగా గుర్తింపు

మొదటి పేజి తరువాయి




రాజకీయంగాను వాటి ఫలాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని చంద్రబాబు సూచించారు. ఐటీ హబ్?గా విశాఖ : విశాఖ ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు స్పష్టంచేశారు. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో ఐటీ హబ్?గా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. 2028 నాటికి విశాఖలో వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్?లో 4.7లక్షల మంది : పశ్చిమలో ముంబై ఎలాంటి మహానగరమో తూర్పులో విశాఖ అంతటి మహానగరంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. వచ్చే15ఏళ్లలో విశాఖ మహా నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందుతుందని తెలిపారు. వర్క్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ప్రస్తుతం 4.7లక్షల మంది ఉన్నారు. ఈ సంఖ్యను 10లక్షలకు పెంచాలని అభిప్రాయపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడటంతో పాటు రైల్వే జోన్ సాధన వంటి అంశాలు ప్రజల్లోకి తీసుకోవాలని సూచించారు. " విశాఖలో 2028 నాటికి వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయి. భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతోంది. పశ్చిమలో ముంబై ఎలాంటి మహానగరమో తూర్పులో విశాఖ అంతటి మహానగరంగా అభివృద్ధి చెందుతుంది. వచ్చే15ఏళ్లలో విశాఖ మహా నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందుతుంది. వర్క్ ఫ్రమ్ హోమ్?లో భాగంగా ప్రస్తుతం 4.7 లక్షల మంది ఉన్నారు. ఈ సంఖ్యను 10లక్షలకు పెంచాలి. ఏపీలో 15 నెలల్లో వచ్చిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్?ను కాపాడటంతో పాటు రైల్వే జోన్ సాధన వంటి అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి." - సీఎం చంద్రబాబు 15నెలల్లో వేగంగా అభివృద్ధి : గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావటాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. పంచాయతీల పేర్లు మార్పు, స్టాఫ్ పాటర్న్ మార్చాలన్న సీఎం అభిప్రాయాలకు పవన్ మద్దతు తెలిపారు. 15ఏళ్లు తాను ముఖ్యమంత్రిగా పనిచేసినా, గత 15నెలల్లో వేగంగా సాధించినన్ని పెట్టుబడులు గతంలో రాలేదని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. కుల, మతాల మధ్య చిచ్చు : కేబినెట్ భేటీకి ముందు మంత్రి లోకేశ్?తో మంత్రులు సమావేశమయ్యారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని లోకేశ్ మండిపడ్డారు. వైఎస్సార్సీపీ కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులకు లోకేశ్ సూచించారు. వారి కుట్రలను బలంగా తిప్పికొట్టాలన్నారు. చిత్తూరులో అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్సీపీ నేతలు నిప్పు పెట్టారని తెలిపారు. విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై నెపం వేయాలని చూశారని మండిపడ్డారు. చిత్తూరు ఘటనపై క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలని మంత్రి అనితకు లోకేశ్ సూచించారు. నకిలీ మద్యం విషయంలోనూ వైఎస్సార్సీపీ తప్పులు చేసి మనపై రుద్దాలని చూశారని లోకేశ్ తెలిపారు.

# ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి... నెల్లూరు ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు ఆశ్చర్యం!

మొదటి పేజి తరువాయి

- సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనదని చంద్రబాబు కొనియాడారు. ఒకప్పుడు మన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ఒంగోలు జాతి గిత్తలు ఇప్పుడు అంతరించిపోయే దశకు చేరుకోవడం బాధాకరమని అన్నారు. "మన దగ్గర కనుమరుగవుతున్న ఒంగోలు జాతిని బ్రెజిల్ దేశం పరిరక్షించి, ప్రపంచానికి అందిస్తుండటం మనం ఆలోచించాల్సిన విషయం. ఈ నేపథ్యంలో ఒంగోలు జాతి పరిరక్షణకు 'సేవ్ ది బుల్' నినాదంతో ముందుకు రావడం అభినందనీయం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎద్దుల శక్తితో 5 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ 'పవర్ ఆఫ్ బుల్స్' అంటే ఏమిటో చాటిచెప్పారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నందగోకులం లైఫ్ స్కూల్‌ను చంద్రబాబు ప్రారంభించారు. సాధారణ విద్యార్థులను అసాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దే ఈ ప్రయత్నం గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజం మనకు ఎంతో ఇస్తుంది. సమాజం సహకారంతో పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి సేవ చేయాలి. డబ్బు ఇవ్వడం మాత్రమే కాదు, ఇలాంటి మంచి పనుల ద్వారా భావితరాలకు ఉత్తమ పౌరులను అందించాలి" అని పిలుపునిచ్చారు. చింతా శశిధర్ ఫౌండేషన్ పీ4 మోడల్‌లో ఈ స్కూల్‌ను అద్భుతంగా నడుపుతోందని ప్రశంసించారు. అనంతరం, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. సుమారు 15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాల్ తయారు చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, పర్యావరణ పరిరక్షణకు ఇది దోహదపడుతుందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని, దగదర్తిలో విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు, జాతీయ రహదారి, రైల్వే కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధికి బాటలు వేస్తాయని భరోసా ఇచ్చారు. "2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుంది. అందులో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. విశాఖలో రూ.87



వేల కోట్లతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ రాబోతోంది. పేదరికాన్ని నిర్మూలించే బాధ్యతను అందరూ తీసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. నరెడ్కో 15వ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తు చేశారు. మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకోవాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

### ఫలితాలు కనిపిస్తున్నాయి..

హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 %బూ% ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.




తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

### ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎలివేటెడ్ కారిడార్..

ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించారని గుర్తు చేశారు. శామీర్‌పేటలో రూ.3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని తెలిపారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలో సరఫరా జరుగుతుందని భట్టి తెలిపారు.

### ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు..

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# దాడి లక్ష్యం ధర్మాసనమే

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మీద ఇటీవల ఒక న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఇది ప్రజలను ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసింది. మన న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి మీద దాడి సామాన్య విషయం కాదు. ఇది సుప్రీం కోర్టు న్యాయవాది చెయ్యటం విస్మయం కలిగిస్తున్నది. సుప్రీం కోర్టులో ప్రాక్టీస్ చేసే న్యాయవాదులు న్యాయశాస్త్రంలో నిష్ణాతులైనవారు. న్యాయం, చట్టం, రాజ్యాంగం, కోర్టు సంప్రదాయాల మీద మంచి అవగాహన కలవారై ఉంటారు. మరి ఆ స్థాయి న్యాయవాది సభ్యత, సంస్కారం, విచక్షణ, వివేకం గాలికి వదిలేసి ఆవేశానికి లోనైనాడంటే దేశంలో విస్తరిస్తున్న అసహన వాతావరణానికి దీన్ని ఒక నిదర్శనంగా చూడాలి. పైగా, ఇది సనాతన ధర్మం పేరిట జరగటం చాలా తీవ్రమైన విషయం. ఈ హేయమైన దాడి మన రాజ్యాంగ చరిత్రలో ఒక చీకటి ఉదంతంగా మిగిలిపోతుందనటంలో సందేహం లేదు. కానీ, ఈ ఉదంతం నుంచి భావి తరాలవారు ఏం నేర్చుకోవాలి? మనం ఏం నేర్పించాలి? ఇది అందరూ లోతుగా ఆలోచించాల్సిన అంశం. మనం ఒక అధునాతన రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం. సనాతన ధర్మం స్థూలంగా నాలుగు అంశాల మీద నిలబడి ఉన్నది. ఒకటి కర్మ సిద్ధాంతం, రెండవది పునర్జన్మ, మూడవది స్వర్గం నరకం, నాలుగవది మనుశాస్త్రం. మను ధర్మశాస్త్రం అని పిలవటం పరిపాటి. ధర్మశాస్త్రంగా సంబోధించి దానికి అర్హతలేని గౌరవాన్ని ఆపాదించారు పూర్వీకులు. ఈ నాలుగు అంశాలు కూడా ఛాందసవాదుల చేతిలో ఉన్న కాలం చెల్లిన అస్త్రాలు. కానీ, గత పది పన్నెండేండ్లుగా సనాతనధర్మ వాదులు కొంత బలం పుంజుకున్న విషయం మనకు తెలియనిది కాదు. దీనికి కారణం నేటి పాలకులు ఈ ధోరణి పట్ల ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ తమ సానుభూతిని, సమ్మతిని వ్యక్తం చెయ్యటమే. అందులో ఎలాంటి సందేహం లేదు. పాలకుల అండ, ఆదరణ లేకపోతే ఆ శక్తులు ఇంత విశృంఖలంగా చెలరేగటం కష్టం. ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టు వర్ణ వ్యవస్థ ద్వారా ఏర్పడిన కులవ్యవస్థను కాదని వర్ణ వ్యవస్థను నిర్వీర్యం చేసి కులానికి పెద్దపీట వేసింది హిందూ సమాజం. ఈ సంప్రదాయాన్ని కాలదన్ని మనం ఒక అధునాతన రాజ్యాంగాన్ని



నిర్మించుకున్నాం. ప్రజలు అందరూ ఒకటే అని నొక్కివక్కాణించి చెప్తుంది మన రాజ్యాం గం. కులం, మతం, జెండర్, భాష, ప్రాం తం, పుట్టుక అనే అంశాలతో సంబంధం లేకుండా భారతీయులందరూ సమాన హోదా కలిగిన ఒక జాతి. ఇదే కదా మన రాజ్యాంగం ఉద్బోధిస్తున్నది. దీని ప్రకార మే కదా హిందువులు ఎక్కువగా ఉన్నా ఈ దేశంలో మహమ్మదీయులు రాష్ట్రపతి అ య్యారు! ఈ రాజ్యాంగం వల్లనే కదా ఎన్నో తరాలుగా వివక్షకు గురైన మహిళలు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఎదిగారు. ఇట్లాంటి వ్యక్తుల న్యాయశాస్త్ర పట్టాను రద్దుచెయ్యాలి. సమాజానికి కనువిప్పు కలిగించేవిధంగా శిక్ష విధించాలి. కానీ, ఇదొక వ్యక్తికి పరిమితం కాదు. వ్యవస్థను ఏ విధంగా సంస్కరించాలనేది అన్ని వర్గాల మేధావులూ ఆలోచించాలి. ముఖ్యంగా ఉన్నత పదవుల్లో ఉన్న నేతలు రాజ్యాంగస్ఫూర్తిని జీర్ణించుకోవాలి. దేశంలో అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారు. ఈ రాజ్యాంగం వల్లనే కదా దళితులు రాష్ట్రపతులు అయ్యారు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు అవ్వగలిగారు. మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుంది. ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా వేడుక చేసుకుంటున్నాం. ఇది మొక్కుబడిగా చేసే ప్రహసనమా లేక రాజ్యాంగం పట్ల గౌరవంతో చేసేదా? ఏదీ గౌరవం? ఎక్కడ గౌరవం. రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమా ణం చేసిన ప్రజా ప్రతినిధులు 'మేం నిఖార్సయిన సనాతన ధర్మ పరిరక్షకులం' అని నొక్కి వక్కాణిస్తుంటే వ్యవస్థ పోడియం చూ స్తూ ఊరకుండిపోయింది గానీ ఇదేం విడ్డూ రం అని అడిగిన నాథుడు లేడు. పైరును కంచె మేసినట్టు, రాజ్యాంగం మీద ప్రమా ణం చేసిన వారి నుంచి రాజ్యాంగానికి ము ప్పు ఉన్నప్పుడు ఏ విధంగా స్పందించాలి? ఒక దళితుడు అత్యున్నత న్యాయమూర్తి పదవిని అధిరోహించటం జీర్ణించుకోలేకనే కదా ఈ ఉన్మాద ధోరణి బయటపడింది. న్యాయస్థానాన్ని గౌరవించవలసిన ప్రథమ బాధ్యత న్యాయవాదుల మీదే ఉంటుంది. తీర్పు ఏ విధంగా ఉన్నా కోర్టును, కోర్టు ఇచ్చే తీర్పును గౌరవించాలని ప్రతి న్యాయవాది బాధ్యతగా తన కక్షిదారులకు తెలియజేయాలి. కానీ, న్యాయవాదులు, న్యాయమూర్తుల మీద దాడికి దిగటం అత్యంత గర్హనీయమైన చర్య ఇది రాజ్యాంగానికి సవాల్ విసరటమే. సదరు నిందితుడిని పట్టుకొని ఉండవచ్చు. అతనికి శిక్ష పడవచ్చు. కానీ, విషపూరితమైన ఈ ఉన్మాదం అనే భావజాలాన్ని ఎలా ఎదుర్కోవాలి? దీన్ని సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి న్యాయవ్యవస్థకు ఉన్నది. కానీ, ఆ అవకాశాన్ని కోర్టు చేజార్చుకున్నది. పదవీ విరమణ తర్వాత అందే ఆకర్షణలకు న్యాయమూర్తులు అతీతులు కాదని నిరూపించారు మన పాలకులు. ఈ మధ్యకాలంలో గట్టిగా మాట్లాడవలసిన సందర్భాల్లో కోర్టు గొంతు మూగపోయినట్టు అనిపిస్తుంది సామాన్య ప్రజానీకానికి. ఇక్కడ మరో విషయాన్ని ప్రస్తావించాలి. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలు వారి గౌరవాన్ని కానీ కోర్టు గౌరవాన్ని కానీ ఇనుమడించేలా లేవు ఈ మధ్యకాలంలో. న్యాయమూర్తులు కూ డా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం గా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు కీలక పాత్ర వహించాలి: చామల రఘుపతి రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కీలక పాత్ర వహించాలని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీ చామల. రఘుపతి రెడ్డిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ప్రధాన పాత్ర వహించిందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క సోషల్ మీడియా నాయకుడి పై ఉందని సోషల్ మీడియా ద్వారా పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని త్వరలో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యలో సోషల్ మీడియా విభాగం వారధి లాగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో వికారాబాద్ అసెంబ్లీ మీడియా ఇంచార్జ్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, సిద్దునూరు యాదగిరి, టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్ కుమార్, కో కోర్డినేటర్ నరేందర్ రోహిత్, వివిధ వార్డుల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన కోత్తోలా కొమురయ్య 70సం,గురువారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కూక్ మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు బొమ్మ యాదగిరి, తుప్పత్తి స్వామి, తుప్పత్తి ప్రభాకర్, కొట్టాల మహేష్, తదితరులు ఉన్నారు

## న్యాయం జరగకపోతే పురుగుల మందు తాగి చస్తాం

సత్యసాయి తాగునీటి పంప్ హౌస్‌కు తాళం



**అక్షర విజేత కృష్ణ :** నష్ట పరిహారం ఇప్పిస్తారా లేక పురుగుల మందు తాగి చామంటారా, అంటూ సత్యసాయి తాగునీటి పంప హౌస్‌కు తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్న సంఘటన కృష్ణా మండల పరిధిలో గుడెబల్లూరు గ్రామ శివారులోని సత్యసాయి తాగునీటి పంప్ హౌస్‌లో చోటు చేసుకుంది గుడేబలూర్ గ్రామానికి చెందిన బుడ్డమోల పార్వతి, కొడుకు మహేష్ సత్య సాయి తాగునీటి పంపు హౌస్ తాళం వేసి పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో మా నాన్న 191 సర్వే నెంబర్ భూమిలో సత్యసాయి తాగునీటి పథకం నిర్మాణం కోసం 20 గుంటల భూమి ఇచ్చారని, ఐతే భూమి భరత్ మాల రోడ్డు పోవడంతో మేము ఎలాంటి లబ్ధి పొందలేదని తెలిపారు. మా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఒక ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే గత 25 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఎలాంటి హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే గత ఆరు నెలల నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు కలవని అధికారులు లేరని, ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదని, అందర్నీ కలిసి కలిసి విసుగు చెందామని, అందుకే మా పొలంలో ఉన్న శ్రీ సత్యసాయి తాగునీటి పంప్ హౌస్‌కు తాళం వేసి పురుగుల మందు డబ్బాతో మాకు న్యాయం కోసం నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మాకు న్యాయం జరిగితే సరే లేదంటే పురుగుల మందు సేవించి ఇక్కడే చనిపోతామని హెచ్చరించారు అయితే ఈ పంప్ హౌస్‌కు తాళం వేయడం వల్ల కృష్ణ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని అధికారులు స్పందించి, వారి సమస్యను త్వరగా పరిష్కరించాలని మండల ప్రజలు కోరారు

## పత్రికా ప్రకటన

బీసీల రాజకీయ భవిష్యత్తును అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

బి ఆర్ కృష్ణ ముదిరాజ్ రాష్ట్ర బీసీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జీవో నంబర్ 9 పై హైకోర్టులో నిలుపుదలకు ప్రభుత్వ వైఫల్యం, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నా, ప్రభుత్వ నిర్లక్ష్యమైన నిర్వాకం కారణంగానే హైకోర్టు స్టే ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని బి.ఆర్.కృష్ణ ముదిరాజ్ ఆయన ఆవేదన వ్యక్తపరిచినాడు. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ తరఫున వాదనలు శాస్త్రీయమైన, సమగ్రంగా వినిపించలేక పోయినారు. దీనివల్ల బీసీల ఆత్మ గౌరవాన్ని అవమానం చేసినారు,బీసీల రాజకీయ భవిష్యత్తును బజారు పాలు చేసినారు. ఇకనైనా బీసీల రాజకీయ భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కొలిక్కిరాని బీసీల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయినది ఇక గ్రామాల్లో సర్పంచ్ లేక అభివృద్ధి లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి, హైకోర్టులోను సుప్రీంకోర్టులోను శాస్త్రీయమైన వాదనను సమగ్రంగా సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకొని ప్రధానమంత్రి గారిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి విపులంగా మా బీసీల తరఫునుంచి వినయపూర్వకంగా విన్నవించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి మనవి చేస్తున్నాను. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా,9 షెడ్యూల్లో పెట్టిన నాడే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత వస్తాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీలు ఎల్లకాలం మరువరనీ, ఈ, క్రెడిట్ ఆయనకే దక్కుతాది బీసీల హృదయాల్లో శాశ్వతంగా ఉండిపోతారనీ ,యావత్ బీసీ లోకం హర్షిస్తారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

ఈ దాడినీ దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం


దాడిపై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,పి. ఆనంద్ మాదిగమహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల వికారాబాద్ జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా,మండల, నాయకత్వం పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ హాజరయ్యారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి,ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిపై ఎన్ టి ఆర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం, దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే సామాన్యుల పరిస్థితి ఏంటనీ ,ఇలాంటి దాడులు పునరావృతం కావద్దు అన్నారు. దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ఆయన వెనుక ఉన్న వారిపై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షులు బి, కృష్ణ మాదిగ, జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ జిల్లా మహిళా నాయకులు పుష్ప రాణి మాదిగ, సునీత,చేయూత పెన్షన్ దారుల సంఘం అధ్యక్షులు మంజుల రెడ్డి, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, నవపేట్ మండల అధ్యక్షుడు సుధాకర్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, చంద్రయ్య మాదిగ, ప్రకాష్ మాదిగ, శ్రీను మాదిగ, వి హెచ్ పి ఎస్ నాయకులు మల్లేష్, పుష్పమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలి




**అక్షరవిజేత మహబూబాబాద్ :** మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలరని మానసికంగా సమస్యలతో సతమతమైన వ్యక్తి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి పది మందిలో ఒకరు మానసిక ఆరోగ్య%శీ% తో కృంగిపోతున్నట్టు ఆయన వివరించారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న జరుపుకునే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి,అపోహలను తొలగించడానికి,సేవల ప్రాధాన్యతను గుర్తుచేయడానికి ఒక గొప్ప వేదికని ఈ సంవత్సరం యొక్క నినాదం సేవల లభ్యత,విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం మన సమాజం ఎదుర్కొంటున్న అత్యవసర సవాళ్లను ప్రతిబింబిస్తోందని ప్రకృతి మహమ్మారులు,రోడ్డు ప్రమాదాలు వంటి విపత్తులు ప్రజల జీవితాలను ఒక్కసారిగా మార్చేస్తాయని ఇల్లు,అస్తి,కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు వైపరీత్యాలు, యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, వలసలు, భయం, నిరాశఆందోళన, తీవ్ర మానసిక ఒత్తిడిని అనుభవిస్తారని. ఇటువంటి పరిస్థితుల్లోమానసిక ప్రథమ చికిత్స మరియుమానసిక సేవలు అందించడం అత్యవసరం ఆయన పేర్కొన్నారు.భారత ప్రభుత్వం 2017లోమానసిక ఆరోగ్య సంరక్షణ చట్టంను అమలు చేసింది.ఈ చట్టం ద్వారా మానసిక సమస్యలున్న వ్యక్తుల హక్కులను రక్షిస్తూ వివక్షను తగ్గించడం లక్ష్యం అని అలాగే 1982లో ప్రారంభమైన జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం1996లో మొదలైన జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో కూడా సేవలు అందుబాటులోకి తెచ్చారన్నారు.తెలంగాణ ప్రభుత్వం మానసిక ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడంలో కీలకమైన అడుగులు వేసిందని ప్రతి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సైకియాట్రిస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయని.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా మానసిక సేవలను చేరుస్తున్నారని.అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం టెలి-మానస్ ఈ సేవ ద్వారా 24గంటలు ఉచిత కౌన్సెలింగ్ అందుబాటులో ఉందని టోల్ ఫ్రీ నంబర్ 14416 ద్వారా ప్రజలు నేరుగా మానసిక నిపుణులను సంప్రదించవచ్చన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సైకియాట్రిస్టు,సైకాలజిస్టు,కౌన్సెలర్లు నియమించబడి రోజుకు సగటున 120 నుండి170 కాల్స్ కి స్పందిస్తున్నారు.అదనంగా,విద్యాసంస్థల్లో గ్రూప్ కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెరుగుతోందన్నారు.మానసిక ఆరోగ్యం కేవలం వైద్యుల బాధ్యత మాత్రమే కాదని ఇది సమాజం మొత్తం పంచుకోవలసిన బాధ్యతని కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,సహోద్యోగులు ఎవరో ఒకరు వినడం,అర్థం చేసుకోవడం,సహాయం చేయడం ద్వారా ఒక జీవితాన్ని మార్చగలరని మనలో చాలామందికి మానసిక వైద్యుడు అంటే పిచ్చి డాక్టర్ అనే అపోహ ఇంకా ఉందని కానీ మానసిక నిపుణుడు కూడా ఒక వైద్యుడే మన మనసు బాధకు మందు చూపే వ్యక్తి అని ఈ అవగాహన పెరగడం ద్వారా సమాజం మరింత సానుకూలంగా మారుతుందన్నారు.మనసును బలంగా ఉంచడం మనోధైర్యాన్ని పునరుద్ధరించడం,సమాజాన్ని మానవతా విలువలతో నింపడం ఇదే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025 యొక్క అసలైన స్ఫూర్తి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దులి

వంటిమామిడి మార్కెట్ కమిటీ చెర్మన్ విజయ మోహన్

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మార్కూక్ మండల్ శివార్ వెంకటాపూర్ ఎర్రవల్లి అంగడికిష్టాపూర్ గ్రామలలో ఐకేపి వడ్ల కొనుగోలు కేంద్రాలను వంటిమామిడి మార్కెట్ కమిటీ చెర్మన్ విజయ మోహన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.అదేవిధంగా పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన వారం పది రోజులలో రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వంటి మామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు,గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య,గుర్రాల సత్యనారాయణ,పుట్ట మహేష్, ఎలుక మల్లేశం,గుర్రాల రాజు, కుమార్, ముత్యాలు,పోచయ్య,సత్యనారాయణ,రాజు,జీవన్, కనకవ్వ,ఏపీఎం యాదగిరి,సీసీ కవిత సిఏ స్వాతి, మహిళా సంఘ కార్యదర్శి సత్యలక్ష్మి,కోశాధికారి స్వప్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

పిల్ల పుట్టకముందే కుల్ల కుట్టినట్లు కామరెడ్డి డిక్లరేషన్

బీసీలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలనే దురాలోచన

కోర్టు చెప్పిన వినలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలనే కాకుండా, అన్ని కులాలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, పిల్ల పుట్టకముందే కుళ్ళ కుట్టినట్లు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ఉందని అన్నారు. బిసి రిజర్వేషన్ పై హైకోర్టు మొట్టికాయలు వేసిన పెడచెవిన పెట్టిన అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. బీసీలనే కాకుండా అన్ని కులాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలైన తర్వాత రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిసరాలు అధ్వానంగా తయారైనాయని మండిపడ్డారు. నాటకాలు ఆడకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేవదాసు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు కరణం కిషోర్, వెంకటేష్, మల్లేశం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శ



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామనికి చెందిన కుంటాకోము సత్యనారాయణ గురువారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మార్కుక్ మండల మాజీ జెడ్పిటిసి ఎంబరి మంగమ్మ రామచంద్రం, మండల మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, శుక్రవారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు వంటిమామిడి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్యార మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, పోయిల బాలస్వామి, కుంటాకోము బాబు, కుంటాకోము బాలకృష్ణ,తదితరులు ఉన్నారు.

## కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ ను పరిశీలించిన: మక్తల్ సీఐ రామ్ లాల్





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలపరిధిలోని కృష్ణ బ్రిడ్జి బార్డర్ చెక్పోస్ట్ ను మక్తల్ సీఐ రామ్ లాల్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందిని ఆయన పర్యవేక్షించి వాహనాల తనిఖీల విధానం, భద్రత ఏర్పాట్లు తనిఖీ నిర్వహించి, చెక్పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వాహనాలు తనిఖీ నిర్వహించాలని, వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు అనంతరం మక్తల్ సిఐ రామ్ లాల్, ఎస్ఐ ఎస్ ఏం నవీద్ వారి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలు, అనుమతులు మరియు ప్రయాణికుల వివరాలను సక్రమంగా పరిశీలించి, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంతమవుతున్నందున అక్రమ రవాణా, అనధికారిక వస్తువుల కదలికను అరికట్టేందుకు పోలీసులు ఈ తనిఖీలు కొనసాగిస్తున్నారని తెలిపారు ప్రజలు పోలీసు తనిఖీలకు సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ రామ్ లాల్ తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న

బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి




**అక్షర విజేత ఖమ్మం:-** బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చకుండా గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో పెట్టి బీసీలకు తీరని అన్యాయం చేసినటువంటి బిజెపి పార్టీ ముమ్మాటికి బీసీల ద్రోహి అని, రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ హెచ్చరించారు. రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు ధర్నాలు ర్యాలీలు చేయబోతున్నామని బి సీలకు ద్రోహం చేసిన ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడారు. బీసీల నోటి కాడ కూడుని లాక్కున్న రాజకీయ పార్టీలని వదిలిపెట్టమని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల ద్వారా బీసీ బిడ్డల బతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న బీసీలకు సాంకేతి కారణాలు చూపించి అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలు పద్ధతి మార్చుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీసీలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కేతేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అమృతం మల్లికార్జున్, కార్యదర్శి మసనం శివ నాగేశ్వరరావు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి ,యువజన విభాగం అధ్యక్షులు కూరపాటి సతీష్, మహిళా విభాగం నాయకురాలు చెన్న ఉమాతదితరులు పాల్గొన్నారు.

# బిసి ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ



**అక్షర విజేత ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి :** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలి. అందరి ముందు నేను నిన్ను కొట్టినట్టు నటిస్తా నీవు ఏడ్చినట్టు నటించు అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు. బీసీ సమాజంతో నాటకలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పటికైనా బీసీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేయాలి. నిన్న బీసీ రిజర్వేషన్ల జీవోను స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసే విషయం సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు ముందే తెలుసు కావాలనే తెలంగాణ ప్రజలతో నాటకాలు ఆడుతు. ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ పబ్బం గడుపు కుంటు, ఎన్నికలను దాటవేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం. భారతదేశ చరిత్రలో సుప్రీంకోర్టు, హైకోర్టు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్టే ఇచ్చిన దాఖలలు ఎప్పుడు ఇవ్వలేదు మొట్ట మొదటి సారిగ అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కే దక్కింది. 60 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ, బీసీల మీద ఎప్పుడు ప్రేమ చిత్తశుద్ధి చూపలేదు.బీసీలు అంటే ఒక ఓటర్లుగా చూసింది తప్ప వాళ్ళ అభివృద్ధికి పాటుపడలేదు, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బీసీల కు అండదండగా ఉంటూ బీసీలలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం తీసుకువచ్చింది కనుకనే ఈరోజు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బీసీల జపం చేస్తా ఉంది బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కడం కోసమే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్ల పేరుతో ఒక డ్రామా చేస్తుంది మీకు దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ 42 శాతం ప్రకారం బీసీ ఎమ్మెల్యేలను బీసీ మంత్రులను చెయ్యండి అప్పుడు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు తప్ప ఇట్లాంటి డ్రామాలకు బీసీలు విచ్చిన్నం కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీనీ ముఖ్యమంత్రి చేయాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయద్దు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న స్టే విధించడం బీసీ హక్కులను కాల రాసింది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మూడు రోజులు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపరమైన లొసుగులు సవరణలు చేసుకొని ఎన్నికలు అదే సమయానికి సజావుగా జరిగేటట్టు చూసి తెలంగాణ ప్రభుత్వం ప్రజల యొక్కవిశ్వాసాలను ప్రతిష్టను హుందాతనాన్ని కాపాడాలి. బీసీలంతా ఈ సమయంలో కలిసికట్టుగా ఈ ప్రభుత్వం మీద పోరాడి మన రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు

# నరసన్నపేట ఎంపీటీసీ బరిలో బిజెపి అభ్యర్థి మాచిరెడ్డి రేణుక తిరుపతిరెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** రానున్న స్థానిక ఎంపిటిసి ఎన్నికల బరిలో నరసన్నపేట గ్రామంలోని మాచిరెడ్డి రేణుక తిరుపతిరెడ్డి బీజేపీ ఎంపిటిసి అభ్యర్థిగా బరిలో సిద్ధం అని మాచిరెడ్డి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని మార్కూక్ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఎన్నో కార్యక్రమంలో భాగస్వామ్యుడి ని అయ్యానని పార్టీ అభివృద్ధి కోసం చేసిన పనులు ఎన్నో అక్రమ కేసులు పెట్టినా వెనుతిరగలేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని యువత రాజకీయాలకు రావాలని నాడు ప్రధానమంత్రి కూడా పిలుపునిచ్చినటువంటి ఈ విషయం గుర్తు చేసి కచ్చితంగా యువకుడు అయినటువంటి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి కి పార్టీ బీఫామ్ దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.పదవులకు బీఫాములకు ఆశపడి పార్టీలకు వచ్చే వాళ్లకు కాకుండా పార్టీని నమ్ముకుని పార్టీని భుజాల మీద మోస్తున్నటువంటి కార్యకర్తలకు బీఫామ్ ఇవ్వాలని ఇస్తారని ఆశిస్తూ ధీమా వ్యక్తం చేశారు.

# మైసయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!

### తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బొగుడ గ్రామంలో పోసాని మైసయ్య మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం 5000.వేల రూపాయలు గ్రామస్తుల ద్వారా ఆ కుటుంబానికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో పత్రాల పెంటా గౌడ్ పత్రాల ప్రశాంత్ గౌడ్ పత్రాల శ్రీకాంత్ గౌడ్ పత్రాల స్వామి గౌడ్ పందుల వెంకటేష్ చాకలి రవి పందుల వెంకటేష్ పోసాని శ్రీకాంత్ మెట్టు బాబు మంద మైసయ్య మంద నర్సింలు దాసరం కిష్టయ్య మెట్టు బాలేషా కూచం లక్ష్మణ్ గడ్డం రవి చింతకింది పోచయ్య చాపల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాడిని తీవ్రంగాఖండించిన సమతా సైనిక్ దళ్ సైనికుడు శేఖర్ మాస్టర్



**అక్షర విజేత తెలకపల్లి :** సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ దాడికి యత్నించిన వ్యక్తిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సమతా సైనిక్ దళ్ సైనికుడు శేఖర్ మాస్టర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపిస్తున్న లాయర్ రాకేష్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై తనను అడ్డుకున్నారు. భారత దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దేశ ప్రజలను కలచివేసింది. ఈ ఘటనను పలు పార్టీల నేతలు, ప్రముఖులు ఖండించాలని కోరుతూ, మన దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులపై దాడి చేసి భయపెట్టే ఈ నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవని అన్నారు.ఇది మన దేశ చరిత్రలో ఒక చీకటి రోజని ఇలాంటి పిరికిపంద దాడులతో తాను వెనక్కి తగ్గబోనని ధైర్యంగా ప్రకటించిన మన అజేయమైన భారత ప్రధాన న్యాయమూర్తి బీ.ఆర్.గవాయ్ మా సమత సైనిక్ దళ్ సంఘం మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.

# అనారోగ్యం భరించలేక పంచాయతీ కార్మికుడు భావిలో దూకి మృతి



**అక్షర విజేత,చేవెళ్ల :** భరించలేక ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన చేవెళ్ల పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ వనం శిరీష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంతారం గ్రామ అనుబంధ గ్రామమైన నవలయపల్లికి చెందిన తెలుగు భీమయ్య(58) ఆ గ్రామంలో పంచాయతీ కార్మికుడుగా పని చేస్తున్నాడు. గత కొనాళ్ల నుంచి ఆయన చెవి నొప్పితో బాధ పడుతున్నాడు. చాలా సార్లు ఆసుపత్రి కి చూయించుకున్న తగ్గలేదు. గురువారం ఉదయం ఎనిమిదిన్నర సమ యంలోపే ఆసుపత్రికి వెళ్లాడు. అప్పటికి ఆసుపత్రి తెరవలేదని తిరిగి వచ్చాడు. ఇంటికి వస్తున్న క్రమంలోనే గ్రామ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో ఈత కొడుతూ కనిపించాడు. ఈ సమయంలో ఈత ఎందుకు కొడుతున్నావని తన భార్య అంజమ్మ అడిగింది. ఇంటికి వెళ్లామని బయటకు రమ్మని చెప్పగా బావిగట్టు మీదకు వచ్చిన ఆయన మరల బావిలోకి దూకాడు. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అంజమ్మ గ్రామస్తులకు సమాచారం ఇచ్చింది. గ్రామస్తులు వచ్చి చూడగా ఫలితం లేకపోయింది. విషయాన్ని అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని శ్రమించి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ వనం శిరీష తెలిపారు

# బదిలీపై వెళ్తున్న సీఈఓ మోహన్ రావుకు ఘన సన్మానం

**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని అయ్యవారిగూడెం పి ఎస్ సి ఎస్ సంఘంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్న సుఖ భోగి మోహన్ రావు పి ఎస్ సి ఎస్ రాజుపాలెం సంఘమునకు బదిలీ అయిన సందర్భంగా అయ్యవారిగూడెం సంఘ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి మోహన్ రావును ఘనంగా సన్మానించారు. అనంతరం సాంబశివ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సీఈవోగా బాధ్యతలు నిర్వహిస్తూ సిబ్బందికి సంఘానికి వారధిగా ఉంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.అదేవిధంగా పెద్ద గోపవరం సహకార సంఘంలో సీఈఓ గా పనిచేస్తున్న నల్గొండ వీరారెడ్డి అయ్యవారిగూడెం సహకార సంఘం సీఈవోగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డిఎల్ఈసి వారి ఉత్తర్వులు ప్రకారం మోహన్ రావు పిఎస్ సి ఎస్ రాజుపాలెం సంఘమునకు బదిలీ అయిన క్రమంలో అయ్యవారిగూడెం సంఘం నుండి రిలీవ్ చేసినట్లు ఆయన తెలిపారు. సీఈఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దగోపవరం సెక్రెటరీ వీరారెడ్డి బాధ్యతలు చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సెక్రెటరీ ఏసుబాబు,సంఘ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్



**అక్షర విజేత, చేవెళ్ల :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ మాట్లాడుతూ ఈనెల 14,15 తారీకులలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాలలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలని మున్సిపల్ ఉద్యోగులకు కార్మికులకు పిలుపునిచ్చారు ఈ మహాసభలలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ చేవెళ్ల ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరేష్ కోశాధికారి సిద్ధమ్మ, ఉపాధ్యక్షులు దస్తగిరి ,కిష్టయ్య ,జనార్ధన్,బిల్ కలెక్టర్లు రంగా, రాఘవేందర్ ,ప్రశాంత్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం దుకాణా ల లైసెన్సుల మంజూరుకు దరఖా స్తులను ఆహ్వానం

### ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ శ్రీలత



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల ఎక్సైజ్ శాఖ పరిధిలో 2025-2027 సంవత్సరానికి గానూ 27 రిటైల్ మద్యం దుకాణా ల లైసెన్సుల మంజూరుకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ శ్రీలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో చేవెళ్ల స్టేషన్లోని 3 మద్యం షాపు లు రిజర్వేషన్ కింద ఉన్నాయని, వీటిలో గెజిట్ నెంబర్ ఎస్ఎస్బీ-094 2, 22-097, ఎస్ఎస్బీ-110 గౌడ వర్గానికి కే టాయించినట్లు చెప్పారు. మిగతా 24 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొత్త లైసెన్సులు 2025, డిసెంబర్ 1 నుంచి 2027, నవంబర్ 30 వరకు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. 21 సంవత్సరా ల కంటే పైవయస్సు కలిగిన అర్హత గల వ్యక్తులు రూ. 3 లక్షలు (నాన్ రిఫండబుల్) రుసుం జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎక్సైజ్ కమిషనర్ తెలంగాణ రాష్ట్ర పేరిట డీడీ చలానా ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. దరఖాస్తులను ప్రోహిబిషన్ ఎక్సైస్ స్టేషన్ అక్టోబర్ 18లోగా తెలంగాణ ఎక్సై జ్ అకాడమీ, బండ్లగూడలో సమె ర్పించవచ్చని.చివరి రోజు రద్దీగా ఉండే అవకాశం ఉండడంతో అభ్య ర్థులు ముందుగానే దరఖాస్తు చేసు కోవాలని సూచించారు.

# నేడు, మెదక్ పట్టణం, మెదక్, హవేళీ ఘనపూర్, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

### సబ్ స్టేషన్ మరమ్మతులు, ట్రీ కటింగ్, కరెంట్ తీగల మార్పులు

### పట్టణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు

### ఏడీఈ మోహన్ బాబు

### విద్యుత్ శాఖ



**అక్షర విజేత మెదక్ :** ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్బ్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్, కరెంట్ తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్ తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంతో పాటు మెదక్, హవేళీ ఘనపూర్, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం (ఈనెల 11, 12వ తేదీల్లో) రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్బాబు, మెదక్ పట్టణ, హవేళీ ఘనపూర్ మండల ఏఈ నవీన్, మెదక్, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్కుమార్, దినకర్, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా మండలాల్లోని సబ్బ్టేషన్లలో మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్ల మెయింటెనెన్స్, ట్రీ కటింగ్తో పాటు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్, కరెంట్ తీగలను మార్చాల్సిన అవసరం ఉన్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మోహన్ బాబు, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్ పట్టణ ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈలు నవీన్, రాజ్కుమార్, దినకర్, నర్సింలు కోరారు.

# మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుల మనవరాలు పుట్టినరోజు వేడుకలు

### ముదిగొండ మండలం సువర్ణాపురం నందు జరిగిన పుట్టినరోజు వేడుకలు.





**అక్షర విజేత ముదిగొండ :** మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవందర్-లక్ష్మీ దంపతుల మనవరాలు మ్మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర మరియు జిల్లా మున్నూరు కాపు సోదరులు- సోదరిమణులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యి చిన్నారిని దీవించడం జరిగింది.. ఈ పుట్టినరోజు వేడుకకు జిల్లా సీనియర్ మున్నూరు కాపు నాయకులు పొదిల రవికుమార్,కొత్తసీతారాములు , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, పిసిసి రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, సిపిఎమ్ నాయకులు యర్రా శ్రీనివాసరావు, కనిశెట్టి నర్సయ్య, పగడాల మంజుల,మెంతులశ్రీశైలం,పలుపులేటి నాసరయ్య,మడూరి పూర్ణచంద్రరావు, సముద్రాల శ్రీనివాసరావు,మడూరి ప్రసాద్,జి శ్రీదేవి, చెరుకూరి జనార్ధన్,చెరుకూరి శేషగిరిరావు,సంపటి నరసింహారావు,పగడాల కిషోర్, జివివిఎల్ నరసింహారావు,కి హెచ్ విప్లవ్ కుమార్,చౌడం నరసింహారావు, సత్యాల మధు, బండారు నాగేశ్వరరావు, చెరుకూరి పూర్ణచంద్రరావు, యాసా రామరావు రమేష్, గోకుల్,ఇమ్మడిశెట్టి సంపత్, కోనేటి నారాయణ, పాల్వంచ ధర్మా నాయుడు మరియు బి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించని ఖాతాదారులకు నోటీసులు జారీ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని ఎంపీ పటేల్ గూడ రైతు సేవ సహకార సంఘంలో ఎల్టి రుణాలపై బకాయిలు చెల్లించని ఖాతాదారులకు 30 మార్చి 2025 మీద సెక్షన్ 71 ప్రకారం నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జె.ఆర్ "ఎస్ఓడి" హైదరాబాద్ జాయింట్ రిజిస్ట్రార్ సూర్యచంద్రరావు శుక్రవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ పటేల్ గూడ రైతు సహకార సంఘంలో 30 మందికి నోటీసులు ఇవ్వగా 6 మంది హాజరయ్యారని, అందులో ఇద్దరు బాకీ రుసుమును చెల్లించడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పటేల్ కూడా సహకార సంఘం చైర్మన్ జమ్మ శ్రీశైలం, సీఈవో మాధవి, లీగల్ టీం అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైకోర్టు ఎలక్షన్ వాయిదా వేయడాన్ని నల్ల బ్యాడ్జ్ లతోనిరసన....





**అక్షర విజేత దేవరకొండ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో ఎలక్షన్లను హైకోర్టు నాలుగు వారాలు వాయిదా వేస్తూ స్టే ఇవ్వడం నిరసిస్తూ శాంతియుత ర్యాలీ ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్ల బ్యాడ్జిల్లాలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42% బీసీ రిజర్వేషన్ను ఏర్పాటు చేస్తామని చెప్పి,ఆర్డినెన్స్ జీవోను ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసి, తమ సామాజిక వర్గం నాయకులతో హైకోర్టు,సుప్రీంకోర్టులలో కేసులు వేసి మరోసారి బీసీలకు నమ్మకద్రోహం చేశారని,చిత్తశుద్ధి ఉంటే మీ సామాజిక వర్గం నాయకులతోటి మీరు సంప్రదించి కోర్టులో ఉన్నటువంటి కేసులను విరమింప చేసుకోవాలని 42 శాతం రిజర్వేషన్ను అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల బీసీ సమాజం మొత్తం ఐక్యమై ఉద్యమించి మాకు కావలసినటువంటి మా రిజర్వేషన్ను జనాభా ప్రాతిపదికన పొందే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోళ్ళేటి భాస్కర చారి, వి. ఆర్మీ శ్రీను, రెడ్డి కోటేశ్వరరావు, కూరెళ్ళ కృష్ణమాచారి, పతలావత్ లక్ష్మణ నాయక్, నల్ల గ్లాసు కృష్ణ యాదవ్, రెడ్డి యాదయ్య, గడిగే అర్జున్, అప్పం వీరయ్య, గడ్డం బిక్షమయ్య,దామెర శాంసన్,తోటుపల్లి శ్రీను, భీమగొని శివగౌడ్, పల్స శ్రీనివాస్ గౌడ్, మేదర సంఘం వెంకటయ్య, పెరికేటి శ్రీనివాసాచారి, కృష్ణ ప్రసాద్, జ్యోతిబాసు బీసీ సంఘానికి మద్దతుగా జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ చందు నాయక్, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నియోజకవర్గ అధ్యక్షులు జిల్లా రాములు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సీఈఓ మోహన్ రావుకు ఘన సన్మానం





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని అయ్యావారిగూడెం పి ఎస్ సి ఎస్ సంఘంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్న సుఖ భోగి మోహన్ రావు పి ఎస్ సి ఎస్ రాజుపాలెం సంఘమునకు బదిలీ అయిన సందర్భంగా అయ్యావారిగూడెం సంఘ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి మోహన్ రావును ఘనంగా సన్మానించారు. అనంతరం సాంబశివ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సీఈవోగా బాధ్యతలు నిర్వహిస్తూ సిబ్బందికి సంఘానికి వారధిగా ఉంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. అదేవిధంగా పెద్ద గోపవరం సహకార సంఘంలో సీఈఓ గా పనిచేస్తున్న నల్గొండ వీరారెడ్డి అయ్యావారిగూడెం సహకార సంఘం సీఈవోగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డిఎల్ఈసి వారి ఉత్తర్వులు ప్రకారం మోహన్ రావు పిఎస్ సి ఎస్ రాజుపాలెం సంఘమునకు బదిలీ అయిన క్రమంలో అయ్యావారిగూడెం సంఘం నుండి రిలీవ్ చేసినట్లు ఆయన తెలిపారు. సీఈఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దగోపవరం సెక్రెటరీ వీరారెడ్డి బాధ్యతలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సెక్రెటరీ ఏసుబాబు,సంఘ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనలో 600 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. శుక్రవారం శ్రావ్య గార్డెన్ లో సీపీ పోలీసు సిబ్బందితో తమ తమ విధుల నిర్వహణ కోసము ఏ విధంగా నిర్వహించాలి అనే బ్రీఫింగ్ నిర్వహించారు. ప్రతి సిబ్బంది తమ విధులను నిక్కచ్చిగా నిర్వహించాలని , సిబ్బందికి ఎలాంటి సమాచారం తెలిసిన త్వరితగతిన తమపై స్థాయి అధికారులకు తెలియజేయాలని , ప్రతి సిబ్బంది తమ డ్యూటీ స్థలం విడిచి ఎక్కడికి వెళ్లరాదని తెలియజేశారు. అనునిత్యము సిబ్బంది అలర్ట్ గా ఉండాలని, 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి , నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , సి టి సి , ట్రాఫిక్ ఏసీపీలు రాజా వెంకటరెడ్డి , వెంకట్ రెడ్డి , శ్రీనివాస్, నాగేంద్ర చారి , రాజశేఖర్ , మస్తాన్ అలీ, సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన మల్టీజోన్ 1 ఐ.జి.పి









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేసిన బందోబస్తును మల్టీజోన్ 1 ఐజీపీ చంద్ర శేఖర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్టీ జోన్ -1 ఐ.జి.పి. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తీసుకున్నబందోబస్తు ఏర్పాట్లను నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ బందోబస్తులో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి , అదనపు డి.సి.పి ( ఎ. ఆర్ ) రామచంద్రరావు , నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , సి టి సి , ట్రాఫిక్ ఏసీపీలు రాజా వెంకటరెడ్డి , వెంకట్ రెడ్డి , శ్రీనివాస్, నాగేంద్ర చారి, రాజశేఖర్ , మస్తాన్ అలీ, సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన సీపీ సాయిచైతన్య**

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో హెలిప్యాడ్ ద్వారా జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీపీ సాయిచైతన్య పుష్పగుచ్ఛం అందించారు.

# బంజారా పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షరవిజేత మహబూబాబాద్ :** జిల్లా బంజార పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ బిషప్ డి లాల్ సింగ్,చైర్మన్ రెవ బి పాల్ శంకర్ ఆధ్వర్యంలో సమన్వయకర్త రెవ జె హత్తిరాం అధ్యక్షతన అన్ని మండలాల పాస్టర్ లను కలిపి ఒక నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫెలోషిప్ కు జిల్లా ప్రెసిడెంట్ గా పాస్టర్ జి జేమ్స్ రాందాస్,వైస్ ప్రెసిడెంట్ గా రెవ పేతురు జనరల్ సెక్రటరీ గా పాస్టర్ జి బుచ్చన్న,జాయింట్ సెక్రటరీ గా పాస్టర్ బి శ్రీను నాయక్ ట్రెజరర్ గా పాస్టర్ బి స్టాలిన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాస్టర్ బి పండరినాథ్,పాస్టర్ యల్ రాంసింగ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు రెవ బి మోహన్ కమిటీ పెద్దలు జి లాలునాయక్,బిషప్ డి మల్సూర్ నాయక్,బిషప్ బి జాన్ నాయక్ రెవ జి మోతీలాల్ రెవ జి బాబురావు రెవ యల్ విజయ్ కుమార్ పాస్టర్ యమ్ బాలు నాయక్ రెవ డేవిడ్ రవి పాస్టర్ జి యిర్మీయా అన్ని మండలాల పాస్టర్ లు ఇతర ప్రజాప్రతినిధులు పాలుపొందారు.

# చదుకోవడం ఇష్టం లేకనే..!

ఫినాయిల్ తాగిన విద్యార్థి

కేశంపేట మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ఘటన

పాఠశాలను సందర్శించిన కేశంపేట విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్

ఘటనపై మీడియా బృందం పరిశీలన

విద్యార్థులు నా కన్నబిడ్డ లాంటివారు – ప్రిన్సిపల్ ప్రీతి

మరో విద్యార్థి సహాయంతో ఫినాయిల్ సేవించిన హర్షవర్ధన్

గతంలో రెండు పర్యాయాలు గురుకులం నుండి పరారు





**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం జ్యోతిబాపూలే ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఫినాయిల్ తాగిన విద్యార్థి సంఘటనలో కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి. పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక విద్యార్థి ఫినాయిల్ సేకరించి దానిని సేవించాడు. దీనికి మరో విద్యార్థి తెలియకుండానే అతడికి సహకరించాడు. దసరాకు ఇంటికి వెళ్లి వచ్చిన హర్షవర్ధన్ అనే పదవ తరగతి విద్యార్థి నిన్న అల్పాహారం సమయంలో ఫినాయిల్ బాటిల్ లో కొంచెం ఫినాయిల్ సేవించిన ఘటనపై కేశంపేట మండలం సంగెం విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ శుక్రవారం గురుకులాన్ని సందర్శించారు అదేవిధంగా స్థానిక మీడియా ప్రతినిధులు సైతం ఈ ఘటనపై వాస్తవాలను పరిశీలించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న హర్షవర్ధన్ తన సహచర విద్యార్థి వీరాంజనేయులు సహకారంతో ఫినాయిల్ బాటిల్ ను తెప్పించుకుని దానిని సేవించాలని ఎంఈఓ చంద్రశేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించిన సిసి ఫుటేజీని పరిశీలించాక విద్యార్థి హర్షవర్ధన్ ఉద్దేశపూర్వకంగా ఫినాయిల్ తాగినట్టు స్పష్టం అవుతుంది. విద్యార్థి ఫినాయిల్ సేవించాక వెంటనే పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి దీనిని గమనించి విద్యార్థిని వెంటనే స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం ఆరా తీశారు. మీడియా ద్వారా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సొంత ఉద్దేశంతో ఫినాయిల్ తాగడం చదువుపై అయిష్టత వంటి విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అయితే ప్రభుత్వం, అదేవిధంగా గురుకుల సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో విద్యార్థులకు చదువులు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యార్థులు ఏదైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.

**గతంలో రెండుసార్లు పరారీ**

ఈ గురుకుల పాఠశాలలో చిలకమర్రి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు హర్షవర్ధన్ రెండు పర్యాయాలు గురుకుల పాఠశాలలో తనకు చదువు ఇష్టం లేక పరారయ్యాడు అని ప్రిన్సిపల్ ప్రీతి తదితర సహచర ఉపాధ్యాయులు తెలిపారు. ఇటీవల దసరా సెలవులపై వెళ్లిన హర్షవర్ధన్ ఇటీవల గురుకులానికి వచ్చాడని తన తోటి విద్యార్థులతో గురుకులంలో చదువుకునే ఇష్టం లేదని తన కుటుంబ సభ్యులు బలవంతంగా ఇక్కడ చదువుపిస్తున్నారని తన గోడు వెళ్ళబోసుకున్నట్లు సహచర విద్యార్థులు మీడియా ముందు తెలిపారు. అందరూ విద్యార్థులు ఇక్కడ ఎంతో చక్కగా చదువుకుంటున్నారని వారికి ఉపాధ్యాయులు కూడా తమ కన్నబిడ్డల భావిస్తూ విద్యను అందిస్తున్నారని ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వారు విద్యను అభ్యసిస్తున్నారని కేవలం హర్షవర్ధన్ తనకు చదువుకోవడం ఇష్టం లేక ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని అయినా అతనికి తమ బిడ్డలని భావించి చికిత్స చేయించామని ప్రిన్సిపల్ ప్రీతి తెలిపారు. గతంలో కూడా ఈ విద్యార్థి కొంత చదువుపై విముక్తా కనపరిచే వాడని పాఠశాల పీఈటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సిసి ఫుటేజీలో ఫినాయిల్ బాటిల్ మరో విద్యార్థితో కలిసి తీసుకువెళ్లి ఒక మూత వరకు సేవించి ఉండవచ్చని ఇది సిసి ఫుటేజ్ లో తెలిసిందని వారు పేర్కొన్నారు. చదువుకుంటున్న విద్యార్థి హర్షవర్ధన్ పెద్దమ్మ సంతోష కూడా ఈ పాఠశాలలోనే స్వీపర్గా పనిచేస్తుంది. ఆమె ముందు కూడా పలు సందర్భాల్లో చదువుపైష్టత చూపిన సందర్భాలు ఉన్నాయని ఈ సందర్భంగా మీడియా ముందు తెలియజేసింది.

**గురుకులం సందర్శించిన ఎంఈఓ చంద్రశేఖర్**

విద్యార్థి హర్షవర్ధన్ ఫినాయిల్ తాగిన ఘటనపై కేశంపేట మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ శుక్రవారం గురుకులాన్ని సందర్శించారు. పాఠశాలలో ఆయన పలు విభాగాలను సందర్శించి ఉపాధ్యాయులతో అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధగా చదువుకోవాలని అమ్మానాన్న తమపై ఎంతో నమ్మకం పెట్టుకుని గురుకులానికి పంపిస్తానని వారి ఆశలను వమ్ము చేయకుండా బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఎంఈఓ విద్యార్థులకు సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు సూచించాలని తోటి స్నేహితులు కూడా ఉపాధ్యాయులకు అన్ని విషయాలు చెప్పవచ్చని అనవసరంగా ఇలాంటి విపత్కర పనులు చేపట్టి గురుకులానికి చెడ్డ పేరు ఆపాదించవద్దని సూచించారు.

**మీడియా మా వివరణ తీసుకోవాలి**

గురుకులంపై విమర్శలు ఆరోపణలు వచ్చినప్పుడు ఒకసారి తమ అభిప్రాయం కూడా సేకరించే బాగుంటుందని పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి తెలిపారు. శుక్రవారం ఎంఈఓ చంద్రశేఖర్ తదితర మీడియా బృందం గురుకులాన్ని పర్యటించిన సందర్భంగా ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలు ఏవి దాచిపెట్టడం జరగదని కాకపోతే విద్యార్థులు ఏదో తమ సొంత సమస్యలతో కొన్ని తికమక పనులు చేసినప్పుడు వాటిని గురుకులంపై పేరెంట్స్ కూడా ఆపాదించడం సరికాదని తెలిపారు. విద్యార్థులకు ఇక్కడ ఎంతో స్వేచ్ఛ ఉందని వారికి సరైన సమయంలో భోజనం వసతి మంచి విద్య అందిస్తున్నామని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో వారికి విద్య లభిస్తుందని తెలిపారు. ఈ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హర్షవర్ధన్ గతంలో రెండు సార్లు పాఠశాల నుండి పారిపోయాడని చదువుకోవడం ఇష్టం లేదని అహిష్టతగా వ్యవహరించడం తన తోటి విద్యార్థులు కూడా తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. గురువారం సదరు విద్యార్థి ఎందుకు ఫినాయిల్ తాగాడు తమ కూడా అర్థం కాలేదని తనకు చదువుపైష్టత ఉందని ఆమె స్పష్టం చేశారు. అయినా విద్యార్థులు తన కన్న పిల్లల లాంటి వారని ప్రిన్సిపల్ ప్రీతి పేర్కొంది. తాను కూడా హాస్టల్ విద్యార్థిని గాని రాణించాలని ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే చక్కని చదువు హాస్టల్ ద్వారా లభించిందని హామీ సందర్భంగా పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు తప్పకుండా వివరణ కూడా అడిగితే బాగుంటుందని ఆమె అభిప్రాయం చేశారు..

# చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో రాస్తారోకో








**అక్షర విజేత,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కేంద్రంలోని దుకాణాలు బందు చేసి కంది హైవే లింకులో రాస్తారోకో నిర్వహించడం స్తంభించిన వాహనాలు బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు. బీసీ సేన జాతీయ అధ్యక్షులు షాబాద్ అక్టోబర్ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిండంతో నేడు తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘాల అధినేత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపునివ్వడం,జరిగింది,బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ,సూచన మేరకు చేవెళ్ల నియోజకవర్గం లో వివిధ మండలాల్లో మరియు షాద్నగర్ నియోజకవర్గం లోని మండలాల్లో బీసీ సేన నాయకులు పెద్ద ఎత్తున ధర్నా చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలని నినాదాలు చేస్తూ రాస్తారోకోలు నిర్వహించడం జరిగింది. మండలంలోని తాసిల్దారులకు వినతి పత్రం అందించారు. బీసీ సేనకు మద్దతుగా వివిధ పార్టీల నాయకులు మద్దతు చెల్లి బరువు 40 సంవత్సరాల నుంచి బీసీలకు అన్యాయం జరుగుతుందని. అగ్రకులాల వారు బీసీలకు అనగదొక్కుతూ బీసీల సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదని ఉద్దేశంతో ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ, మండల అధ్యక్షులు దయాకర్ చారి, ఉపాధ్యక్షులు బాల్రాజ్, యోజన అధ్యక్షులు అజయ్ కుమార్, శ్రీనివాస్, మల్లేష్ మహేందర్, విట్టలయ్య, బీసీ సేన నాయకులు శ్రీశైలం, క్యామ నారాయణ, బిజెపి రాము, రాగవ చారి, స్వామి సార్, గోపాల్, కుమ్మరి శ్రీను, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రవీందర్, వెంకట యాదవ్ , యాదవ్, మరంపల్లి వెంకటేష్,మరియు



బీసీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలి

**అక్షరవిజేత మహబూబాబాద్ :** మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలరని మానసికంగా సమస్యలతో సతమతమైన వ్యక్తి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పది మందిలో ఒకరు మానసిక ఆరోగ్య%శీ% తో కృంగిపోతున్నట్టు ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న జరుపుకునే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి,అపోహలను తొలగించడానికి, సేవల ప్రాధాన్యతను గుర్తుచేయడానికి ఒక గొప్ప వేదికని ఈ సంవత్సరం యొక్క నినాదం సేవల లభ్యత,వివత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం మన సమాజం ఎదుర్కొంటున్న అత్యవసర సవాళ్లను ప్రతిబింబిస్తోందని ప్రకృతి మహమ్మారులు,రోడ్డు ప్రమాదాలు వంటి విపత్తులు ప్రజల జీవితాలను ఒక్కసారిగా మార్చేస్తాయని ఇల్లు,అస్తి,కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు వైపరీత్యాలు,యుద్ధాలు,ఉగ్రవాద దాడులు, వలసలు, భయం, నిరాశఆందోళన, తీవ్ర మానసిక ఒత్తిడిని అనుభవిస్తారని. ఇటువంటి పరిస్థితుల్లోమానసిక ప్రథమ చికిత్స మరియుమానసిక సేవలు అందించడం అత్యవసరం ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం 2017లోమానసిక ఆరోగ్య సంరక్షణ చట్టంను అమలు చేసింది. ఈ చట్టం ద్వారా మానసిక సమస్యలున్న వ్యక్తుల హక్కులను రక్షిస్తూ వివక్షను తగ్గించడం లక్ష్యం అని అలాగే 1982లో ప్రారంభమైన




జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం1996లో మొదలైన జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో కూడా సేవలు అందుబాటులోకి తెచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మానసిక ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడంలో కీలకమైన అడుగులు వేసిందని ప్రతి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సైకియాట్రిస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయని. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా మానసిక సేవలను చేరుస్తున్నారని. అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం టెలి-మానస్ ఈ సేవ ద్వారా 24గంటలు ఉచిత కౌన్సెలింగ్ అందుబాటులో ఉందని టోల్ ఫ్రీ నంబర్ 14416 ద్వారా ప్రజలు నేరుగా మానసిక నిపుణులను సంప్రదించవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సైకియాట్రిస్టు,సైకాలజిస్టు,కౌన్సెలర్లు నియమించబడి రోజుకు సగటున 120 నుండి170 కాల్స్ కి స్పందిస్తున్నారు. అదనంగా,విద్యాసంస్థల్లో గ్రూప్ కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెరుగుతోందన్నారు. మానసిక ఆరోగ్యం కేవలం వైద్యుల బాధ్యత మాత్రమే కాదని ఇది సమాజం మొత్తం పంచుకోవలసిన బాధ్యతని కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,సహోద్యోగులు ఎవరో ఒకరు వినడం,అర్థం చేసుకోవడం,సహాయం చేయడం ద్వారా ఒక జీవితాన్ని మార్చగలరని మనలో చాలామందికి మానసిక వైద్యుడు అంటే పిచ్చి డాక్టర్ అనే అపోహ ఇంకా ఉందని కానీ మానసిక నిపుణుడు కూడా ఒక వైద్యుడే మన మనసు బాధకు మందు చూపే వ్యక్తి అని ఈ అవగాహన పెరగడం ద్వారా సమాజం మరింత సానుకూలంగా మారుతుందన్నారు. మనసును బలంగా ఉంచడం మనోధైర్యాన్ని పునరుద్ధరించడం,సమాజాన్ని మానవతా విలువలతో నింపడం ఇదే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025 యొక్క అసలైన స్ఫూర్తి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ వైఫల్య శీ

కోర్టు తీర్పు తర్వాత అయినా బీసీ ప్రయోజనాల కొరకు చర్యలు తీసుకోవాలి మాజీ ఎంపీ నామ

**అక్షర విజేత ఖమ్మం :** బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమైందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో.9పై హైకోర్టు స్టే ఇవ్వడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయమై నామ స్పందిస్తూ బీసీల హక్కులు, అవకాశాలను రక్షించాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆయన విమర్శించారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొనిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ నేడు రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి పదహారు మంది ఎంపీలు వుండి కూడా బీసీ రేజర్వేషన్ల విషయమై ఏనాడు కూడా పార్లమెంట్ ను స్థంబింపజేయలేదని, కనీసం వారి హక్కుల కోసం పోరాటం చేయలేదన్నారు. రెండు పార్టీలు కూడా బీసీ లను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల ద్వంద వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పార్లమెంటులో చట్టం



ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కేసీఆర్ సూచనలు మేరకు బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిన తీరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సక్రమంగా సిద్ధం చేయకపోవడం, చట్టపరమైన ప్రక్రియలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు బీసీ వర్గాల అభ్యున్నతి పేరుతో గొప్ప హామీలు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను మరిచిపోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గంలో ముందుకు సాగకపోవడం వల్ల బీసీ వర్గాల ఆత్మగౌరవం దెబ్బతింటోందని మాజీ ఎంపీ నామ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులు, ప్రయోజనాలను కాపాడే దిశగా సక్రమమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గౌరవం, హక్కులు రెండూ సమానంగా లభించాయి. కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ నిర్లక్ష్యం తాలూకు చీకట్లు కమ్ముకుంటున్నాయన్నారు. బీసీల హక్కులు, గౌరవం రక్షించడంలో బిఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

# నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకోసం నిధులు కేటాయించండి

### సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించిన అర్బన్ ఎమ్మెల్యే





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ప్రధానంగా అభివృద్ధికి కావల్సిన నిధుల పై దృష్టి సారిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర ప్రణాళిక అంచనాల వ్యయంతో అర్బన్ ఎమ్మెల్యే అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ వినతి పత్రాలు సమర్పించారు. శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించేందుకుగాను నిజామాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా కలెక్టరేట్ లో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అభిలాషను ప్రతిబింబించే కింది అంశాలను ప్రస్తావించినట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ తెలిపారు. నగరంలోని హౌసింగ్ %-% ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు కాగా నిజామాబాదు అర్బన్ లో భూమి కొరత వల్ల కేవలం 1757 మందికి మాత్రమే సాంక్షన్ అయ్యాయని, మిగిలిన 1753 మంది లబ్ధిదారులకు ప్రభుత్వమే భూమిని కేటాయించి ఇళ్ల నిర్మాణం చెప్పట్టాలని కోరారు. చంద్రశేఖర్ నగర్ కాలనిలో 4-5 ఎకరాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో 1753 మంది లబ్ధిదారులకు ఇండ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని కోరారు. నాగారంలో డబుల్ ఇండ్ల మరమ్మతులకు గతంలో ఇచ్చిన 1.25 కోట్ల నిధులకు అదనంగా పనులు పూర్తి కావడానికి సరిపడా నిధులు మంజూరు చేయాలనీ కోరడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి: అభివృద్ధికి నిధుల కేటాయింపు, ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు వైద్య సిబ్బంది నియామకం గురించి ప్రస్తావిస్తూ లేఖ ఇవ్వడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ స్కూల్: ఇందూరు నగరం లో 10-12 ఎకరాల స్థలంలో ఇంటెగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అనువుగా జీ.ఓ.లో మార్పులు చేసి అనుమతి ఇచ్చి స్కూల్ నిర్మాణం చెప్పట్టాలి అని విన్నవించడం జరిగింది. సుమారు రెండు సంవత్సరాలు గడుస్త ఉన్న నియోజకవర్గ అభివృద్ధికి సిడిపి నిధులు విడుదల కాలేదని, త్వరతిగతిన విడుదల చేయాలనీ కోరడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.10 కోట్లు రూపాయలతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ వెంటనే కేటాయించాలని కోరడం జరిగింది. మున్సిపల్ అభివృద్ధి నియోగకవర్గం లోని పార్కులు, రోడ్లు జంక్షన్ అభివృద్ధి పనుల కోసం రూ.99.78 కోట్ల ప్రణాళిక సిద్ధం చేసి పనుల జాబితాను సమర్పించడం జరిగింది. వాటికి అవసరం అయ్యే నిధులు వెంటనే విడుదల చేయాలనీ కోరడం జరిగింది. ఇందూరు నగర బస్సు స్టాండ్ లో ఆధునిక సౌకర్యాలతో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఐటీ హబ్ లో ఖాళీగా పోస్టులను భర్తీ చేసి లీడింగ్ లో ఉన్న నూతన కంపెనీలను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలి విన్నవించడం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ప్రజల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సిఎంను కోరారు.

# చట్టంను మించినరేవంత్

### అహంకారయి
### రాజకీయ లాభం కోసం రిజర్వేషన్లతో ఆట.
### హైకోర్టు స్టే ప్రభుత్వం వైఫల్యానికి చిహ్నం.
### బీసీల హక్కులు తాకట్టు
### జిల్లా మంత్రులు కమిషన్ కోసమే పని చేస్తున్నారు.
### రెండేళ్లు దాటిన జిల్లాలో కనిపించిన ప్రగతి.
### కేంద్ర ప్రభుత్వం నిధులను మావి అని చెప్పుకోవడం శోచనీయం.
### మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.



**అక్షర విజేత ఖమ్మం :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు విధించిన స్టే రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో కాంగ్రెస్ పాలనకు నల్లపేజీగా నిలిచిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, "రాజకీయ లాభం కోసం చట్టాన్ని తాకట్టు పెట్టిన ఈ ప్రభుత్వం ఇప్పుడు న్యాయస్థానం చేతిలో చెంపదెబ్బ తిన్నది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీ వర్గాల మద్దతు సంపాదించాలనే ఉద్దేశంతో తొందరపాటుగా రిజర్వేషన్లను ప్రకటించిందని ఆయన అన్నారు. కానీ ఆ ప్రక్రియలో సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించిన 'ట్రిపుల్ టెస్ట్' ప్రమాణాలను విస్మరించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు. బీసీ వర్గాల సామాజిక, విద్యా స్థితిగతులపై స్వతంత్ర కమిషన్ నివేదిక లేకుండా, ప్రభుత్వ అంచనాల ఆధారంగా శాతం నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన తెలిపారు. "ఈ ప్రభుత్వానికి చట్టపరమైన అవగాహన లేకపోవడం కాదు, కావాలనే నిర్లక్ష్యం చేయడం. చట్టం కంటే రాజకీయ లాభం ముఖ్యం అన్న ధోరణి తెలంగాణ పాలనలో స్థిరపడింది" అని ఆయన విసురుగా అన్నారు. హైకోర్టు స్టే వెనుక ఉన్న అసలు కారణం రేవంత్ ప్రభుత్వ అహంకారం, అధికార దుర్వినియోగమేనని కోటేశ్వరరావు అన్నారు. "న్యాయ సలహాలను పట్టించుకోకుండా, అధికారుల సూచనలను పక్కన పెట్టి, కేవలం రాజకీయ ఒత్తిళ్లకు లోనై తీసుకున్న నిర్ణయాలు ఈ అవమానకర పరిస్థితికి దారి తీశాయి. ప్రజాస్వామ్యంలో చట్టం కంటే పెద్దది ఏదీ లేదు. కానీ రేవంత్ ప్రభుత్వం చట్టాన్ని కాళ్ల కింద వేసి పరిపాలన చేస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలలో పరిపాలన స్తంభించిందని, ప్రజలకు అవసరమైన సేవలు అందడం కష్టమైందని ఆయన వివరించారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడే హక్కు న్యాయవ్యవస్థదే. అందుకే హైకోర్టు ప్రజల తరఫున మాట్లాడింది. ఇది కేవలం రిజర్వేషన్లపై తీర్పు కాదు %-% ఇది రేవంత్ ప్రభుత్వ అహంకారంపై తీర్పు" అని కోటేశ్వరరావు పేర్కొన్నారు. బీసీ వర్గాల అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోందని, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్‌పై విరక్తి వ్యాపిస్తున్నదని ఆయన అన్నారు. "బీసీలు అడుగుతున్నారు %-% మాకు న్యాయం ఎక్కడ? రిజర్వేషన్ల పేరుతో మోసం చేసిన ఈ ప్రభుత్వం నైతిక హక్కు కోల్పోయింది" అని ఆయన హెచ్చరించారు. బీసీ సమాజాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇక రాజకీయంగా తట్టుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు కేవలం రాజకీయ లాభం కోసం చట్టాన్ని ఉల్లంఘించే ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయపరమైన పునాదులు లేకుండా నిర్ణయాలు తీసుకుంది. రాజ్యాంగం చెప్పిన సూత్రాలను విస్మరించింది. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు" అన్నారు. "హైకోర్టు తీర్పు కేవలం ఒక కేసు కాదు, ఇది ఒక బోధ. చట్టం పైనే రాజకీయం ఉండాలి. చట్టాన్ని లెక్కచేయని నాయకత్వం ప్రజల విశ్వాసం కోల్పోతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధానమైన సమస్యలు అలాగే అయిపోయాయని విమర్శించారు. ముగ్గురు మంత్రులు కూడా కేవలం కమిషన్ కోసం ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ప్రతి పనిలో కూడా కమిషన్ తీసుకోకుండా మంత్రులు పనిచేస్తున్న దాఖలాలు ఎక్కడా కూడా కనిపించట్లేదని అన్నారు. అంతే కాకుండా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సైతం మేమే తీసుకువచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నాను. పామాయిల్ సాగు విషయంలో కంపెనీ యజమానులు నకిలీ మొక్కలు పంపిణీ చేసి రైతులను నష్టపరిచినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నకిలీ మొక్కల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు మొక్కలను కూడా మరల ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపించకపోతే జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన ఎదుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా, కందుల శ్రీకృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ డా..నెల్లూరు బెనర్జీ, బోయినపల్లి సురేష్, రుద్ర గాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారులు



### ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సీ.ఎం







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఆర్.భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీనర్సమ్మ గత నెల 29న స్వర్గస్తులు కాగా, శుక్రవారం నిజామాబాద్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న సీ.ఎంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్గాం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీ.ఎం రేవంత్ రెడ్డి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీ.ఎం తో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు ద్వాదశ దినకర్మలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకుని, హెలికాప్టర్ లో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా, విస్తృత స్థాయిలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# క్షత గాత్రులకు సత్వర సేవలు అందించాలి

### 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్



**అక్షర విజేత,చొప్పదండి :** క్షత గాత్రులకు సత్వర వైద్య సేవలు అందించేలా 108 సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం చొప్పదండి మండల కేంద్రం లోని 108 అంబులెన్స్ ను పరిశీలించారు. సిబ్బంది అందిస్తున్న సేవలు, ఔషధాలు ,రికార్డులు, వైద్య పరికరాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సమయంలో క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లాల కుమార్, పైలెట్ దీకొండ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# బిసి రిజర్వేషన్లపై శీ కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది

### బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్



**అక్షర విజేత,చొప్పదండి :** భారతీయ జనతా పార్టీ బిసి మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చినట్టుగావ్యవహరించడం వల్లే హైకోర్టు స్టే ఇచ్చిందని ఈ తీర్పునకు కాంగ్రెస్ సర్కారే పూర్తి బాధ్యత వహించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న ఎన్నికలలో బిసి సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎంపిటిసి తోట కోటేష్ , మాజీ ఉపసర్పంచ్ బైరవని కిట్టు గౌడ్ ,తాటికొండ కుమార్ ,ఏముండ్ల రవి ,ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అసమర్ధ పాలనతో ప్రజలు అయోమయం

### ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ధర్మ సమాజ్ పార్టి భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీ.సీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హడావిడిగా ఎన్నికలు నిర్వహించుటకు సిద్ధమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్లో పెట్టి న్యాయం చేస్తే మేం స్వాగతిస్తాం. కానీ న్యాయ నిపుణులతో చర్చించకుండా?సాధ్య , అసాధ్యాయులు అంచనా వేయకుండా? ఎన్నికల జీ.వో తీసుకురావడాన్ని హైకోర్టు స్టె ఇచ్చింది.దీనివల్ల ప్రజలు అధికారులు అసహనానికి గురవుతున్నారు.ప్రజాధనం వృధా అవుతుంది.ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. అసమర్ధ పాలనతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇది ప్రజా పాలన కాదు వాయిదా పాలన అని విసిగిపోతున్నారు.ఏ పని మొదలుపెట్టిన మధ్యలోనే ఆపేస్తున్నారు.రైతు రుణమాఫీ అందరికి జరగలేదు.యూరియా సకాలంలో రాలేదు. రాజీవ్ యువ శక్తి లేదు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా అన్ని గ్రామాలకు అందలేదు. బతకమ్మ చీరలు లేవు.సకాలంలో ఉద్యోగస్తులకు జీతాలు లేవు. ప్రజలకు అవసరమైన ఆయకట్టు రోడ్లు లేవు. అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడుటకు కారణం మేధావులతో చర్చించిన తర్వాతప్రభుత్వంసమర్ధవంతమైన నిర్ణయం తీసుకోక పోవడమే ఇప్పటికైనా సంపూర్ణ పరిపక్వ నిర్ణయాలతో ప్రజలకు సేవ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ప్రభుత్వానికి సూచించారు.

# బీసీ రిజర్వేషన్ 42 శాతం జీవోని అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు

### బీసీ రిజర్వేషన్ అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.
### ప్రజాసంఘుల నాయకుడు కంబాలపల్లి భాస్కర్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీవో జారీ చేసింది. కావాలని కొంతమంది వ్యక్తులు హైకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు ఆ అని నిరసిస్తూ జీవో జారీచేస్తేవెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట రహదారిపై ప్రజాసంఘుల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ బీసీ సంఘాలు, ఎస్సి దళిత సంఘాల ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం ఎన్నికలు జరపాలని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పుడు కొంత మంది స్వార్ధ నాయకులు హైకోర్టులో పిటిషన్ వేసి బీసీలకు నోటి కాడి బుక్క లాక్కొని ఎన్నికలు నిలిచి పోయేలా స్టే తీసుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనఆలోచన బిసి సాధన సమితి నాయకుడు అశ్వాల బాలరాజ్, రైతు సంఘం నాయకుడు చిందం శ్రీశైలం, రైతు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు వంగల కృష్ణ, మొగిలి మహేష్, పసుల కృష్ణయ్య, లింగం, మొగిలి శ్రీశైలం, యాదవ సంఘం నాయకులు పొట్టి యాదయ్య, గజ్జి ఐలయ్య, సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు మంకు వినోద్, నాయకులు ఏర్పుల మల్లేష, గడ్డం రాజేష్, చంద్రయ్య గౌడ్, పూసల సంఘం లింగం, కుర్ర రాజు నాయక్, గ్యార పాండు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**అక్షర విజేత గజ్వేల్ :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏపిఎం నర్సయ్య,తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండేలా ప్రతి గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతులు వాన కాలం సీజన్ లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దయానంద్ రెడ్డి, ఎల్లారెడ్డి, కిష్టయ్య, అశోక్, కిష్టయ్య, బిక్షపతి గౌడ్,నరసయ్య, గ్రామ కార్యదర్శి నరేందర్, గ్రామ మహిళా సమైఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, పరమేశ్వరమ్మ, ఐకెపి సిబ్బంది రేణుక, కల్పన, రజిత, రమేష్ పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

### అంగన్వాడీ కేంద్రాం లో అక్షరాభ్యాసం..
### అంగన్వాడి టీచర్ శ్రీలత.



**అక్షర విజేత మరిపెడ ం:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఓసి అంగన్వాడీ కేంద్రాంలో అంగన్వాడీ టీచర్ శ్రీలత అధ్వర్యంలో ఉప్పల రమేష్ -కవిత దంపతుల కుమారుడైనా ఉప్పల కౌషిక్ కు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ శ్రీలత ఘణంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటుగా, అంగన్వాడీ కేంద్రంలలో నాణ్యమైన విద్యను నేర్పుతూ,అట పాటలతో కుడుకున్నా అమ్మ ఒడి లాంటిది అంగన్వాడి బడి అని అన్నారు.పిల్లల వయసు కు తగిన బరువు,ఎత్తు ఉంటున్నారా,లేకుంటే వారికి ఏవిధమైన ఆహారం ఇవ్వాలనేది వారి తల్లిదండ్రులకు సూచించడం జరుగుతుందన్నారు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు పాలు,గుడ్లు, పప్పు, ఆకుకూరలతో పాటు, చిరుధాన్యాలు రాగులు, సజ్జలు,కొర్రలు,తదితర వాటిని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు, సరైన పౌష్టికాహారం తిసుకుంటేనే పిల్లలకు పాలు సరిగా అంది ఆరోగ్యంగా ఉంటారని అన్నారు,ఈ కార్యక్రమంలో చంటి పిల్లల తల్లులు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు, ఆయా తదితరులు ఉన్నారు,

# ఆటో డ్రైవర్ల బాకీలు ఎప్పుడు చెల్లిస్తారు..

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న సూర్యాపేట ఆటో డ్రైవర్లు..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12,000 చొప్పున ఇస్తామని చెప్పి రెండేళ్లు కావస్తున్న ఇప్పటికీ ఒక రూపాయి కూడా చెల్లించలేదని.. తమకు రావలసిన 24, 000 రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారని ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్నాల్ సంతోష్ బాబు చౌరస్తాలో సూర్యాపేట ఆటో డ్రైవర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆటో డ్రైవర్ లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అంతేకాకుండా గత బి ఆర్ ఎస్ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆటో డ్రైవర్లకు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా ఇచ్చేవారని గుర్తుచేశారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రమాద బీమాను రెన్యువల్ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 93 మంది ఆటో డ్రైవర్లు మృతి చెందితే వారికి ఎలాంటి బీమా సౌకర్యం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. ఆటో డ్రైవర్లు కనీసం పిల్లల ఫీజులు కట్టుకోలేక కుటుంబాన్ని గడపలేక ఎంతోమంది ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డ ఆటో డ్రైవర్ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రెసియా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న హామీలను వెంటనే అమలు చేయాలని.. లేకపోతే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

యువ నాయకులు ప్రజకు అందుబాటులో ఉండాలి

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి సూచించారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని అందుగుల మేది గ్రామం లో యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కట్టెకోల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మారం సుమన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామాల్లో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు.ముఖ్యం గా యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. ప్రజా సంక్షేమ%శీ% ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థమవుతుందని పేర్కొన్నారు. అనంతరం సుమన్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులతో సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి సీతక్క సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కట్టే కొల్ల వెంకటేష్ తో పాటు యూత్ నాయకులు మేకల రాజేష్,బత్తుల గణేష్,పల్లగొండ శ్యామ్,పనికల రాజు, వెంకటస్వామి, బీరెల్లి. రవితేజ, బండ. నితిన్, రాకేష్, శ్రీను, రాజు, లక్ష్మీ నారాయణ,రాజేష్,వంశీ,మహేశ్, తదితర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హర్యానాలో కులవివక్ష కాటుకు బలైన దళిత ఐపిఎస్

ఘటనపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలి.

కెవిపిఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్

సమాజాన్ని విషపూరితం చేస్తున్న బీజేపీ ఆర్ఎస్ఎస్.



**అక్షర విజేత ఖమ్మం:-** హర్యానాలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ పోరన్ కుమార్ కుల వివక్ష అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, ఇదీ ముమ్మాటికీ అగ్ర కుల ఆధిపత్య హత్యేనని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ స్థాయిలో ఉన్న దళితుడికే ఇంత అవమానం జరిగితే సామాన్య దళితుడు పరిస్థితి ఏంటి, దళితులకు సామాన్యులకు జరుగుతున్న అన్యాయానికి ఇది నిదర్శనం. అని పేర్కొన్నారు. దేశంలో నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని విషతుల్యం చేస్తున్నాయని దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఐపీఎస్ మృతి పట్ల సిట్టింగ్ న్యాయమూర్తి చేత తక్షణమే విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రయాణికులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాగర్ రహదారిపై శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు ప్రయాణికులకు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాన్ని నడపరాదని, రోడ్డుపై వాహనాన్ని నరిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాన్ని నడపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరసింహారావు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు










42 శాతం ఫిట్మెంట్ తో పి ఆర్ సి అమలు చేయాలి

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డిమాండ్

ఏడుపాయల్లో జరిగిన రాష్ట్ర కార్యవర్గం-హాజరైన 33 జిల్లాల అధ్యక్షులు-కార్యదర్శులు

**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు 42 శాతం పిట్ మెంట్ తొ పి ఆర్ సి ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం ప్రసిద్ధపుణ్యక్షేత్రం ఏడుపాయల్లో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గం, తెలంగాణ (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (106) శాఖల ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం హాజరయ్యారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృత మైన చర్చ అనంతరం తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. 01-07-2023- 8 పే రివిజన్ కమీషన్ రిపోర్ట్, ) వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు 42 శాతం పిట్ మెంట్ ను ఇచ్చి, తెలంగాణ రెండవ పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని తీర్మానించారు. పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వం ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం విధి విధానాలను ను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరణ చేయాలని కోరారు. ఉద్యోగ గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్స్ (64) సమస్యల పై సానుకూలంగా స్పందించి (25 డిమాండ్లను కొంత మేరకు పరిష్కరించినందున) రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. ఇంకను కొన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు,డీజిల్ ధరలు రెట్టింపు అయినందున కనీసం రూ.50 వేలకు పెంచాలని కోరారు. జిల్లాల శాఖలు ఫోరమ్స్ ల ఆఫీసు భవనాలకు సంబంధించి ల్యాండ్ అలాట్ మెంట్ నిర్మాణం తదితర విషయాలపై సత్వరం ప్రాసెస్ చేయవలసిందిగా కోరారు. 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ లోపుగా పూర్తి స్థాయిలో చేయాలని ఏకగ్రీవంగా కార్యవర్గం తీర్మానించారు. సెంట్రల్ అసోసియేషన్ కు సంబంధించిన ఈ రోజు వరకు జరిగిన ఆర్టిక ఆర్థిక లావాదేవీలు, జమ, ఖర్చులు బ్యాంక్ స్టేట్ మెంట్ ఆధారంగా ఈ రోజు వరకు నిశితంగా పరిశీలించి, చదివి వినిపించినందున అన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించారు.తీర్మానాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, కోశాధికారి, ఎం.ఉపేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఏ, జగన్మోహన్ రావు, ఎస్. సహదేవ్, ఎం. రామకృష్ణ గౌడ్, ఎస్.నరహరి రావు, ప్రొ. జి. మల్లేశం, సెక్రటరీస్: ఏ పరమేశ్వర్ రెడ్డి, శిరీష, కె. శ్రీనివాస్ రెడ్డి, డా.టి.హరికృష్ణ, పి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీస్: కె. కిరణ్ కుమార్, వి. సురేశ్, పబ్లిసిటీ సెక్రెటరీస్ అస్నాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, ఆఫీస్ సెక్రెటరీస్ ఆర్ శ్రీనివాస్ మూర్తి, టి.వి. ప్రసాద్, శ్రీమతి, కిరణ్మయి, కల్చరల్ సెక్రెటరీస్ ఆర్. కోటాజీ, రాజేష్ కుమార్, స్పోర్ట్స్ గేమ్స్ సెక్రెటరీస్ బట్టు గోపి, గంప శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులు: పి.యాదగిరి, శ్రీమతి. పూనమ్, శ్రీమతి నవీన్ జ్యోతి, మొహమ్మద్ మోహియుద్దీన్, బక్క శ్రీనివాస్, టి. లక్ష్మణ్ గౌడ్, మహిళా చైర్మన్: డా. జి. దీపారెడ్డి కన్వినర్: శ్రీమతి, జె. సుజాత, కోశాధికారి: శ్రీమతి, శాంతి శ్రీ. మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఏ. విఠల్, సి. హెచ్, నాగభూషణం మరియు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు డిపార్ట్మెంట్ ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మరియు మహిళా విభాగాల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయండి






**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జనవరి 25 నుండి28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐద్వా నిరంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. మహిళలకు సమాన హక్కులు, విద్య, వైద్యం, అందించాలని రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాల పై అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి75 సంవత్సరాలు అవుతున్న నేటికీ మహిళల పట్ల సమాజం చిన్న చూపు చూస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైక్రో ఫైనాన్స్ వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. అనంతరం ఆలిండియా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, జిల్లా నాయకురాలు మేకన బోయినసైదమ్మ, విజయలక్ష్మి, షేక్ ఖాజాబీ, ఇందిరాల త్రివేణి, బచ్చలకూరి మంగమ్మ, యానాల సుశీల, సుందరి రమాదేవి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


# అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ దివ్య.....





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఇవాళ జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 15 లక్షల 95వేల 779 రూపాయల చెక్కులను 22 మంది లబ్ధిదారులకు ఆమె సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి లతో కలిసి అందజేసారు. ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 128 మందికి ఒక కోటి పది లక్షల 37 వేల 688 రూపాయల మేర ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు.ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్న తమ ప్రభుత్వం ప్రతి నిరుపేద ఆరోగ్యానికి భద్రత కల్పించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో తొండంగి మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు,పంపా ప్రాజెక్ట్ చైర్మన్ బైరవర్జుల చందు, వెలగా వెంకట కృష్ణారావు, కోడా వెంకటరమణ గజ్జి అప్పలరాజు,పప్పు నవీన్,మంతిన గంగాధర్, సుర్ల బోడయ్య , చొక్కా కాశీ,బోడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఉరివేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొద్చన్ పల్లి తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... తండాకు చెందిన కేతావత్ విజయ్ కుమార్(32) మార్కెటింగ్ చేస్తూ జీవనంసాగిస్తున్నాడు. కాగా గత రెండు రోజులుగా దిగులుగా ఉంటున్నాడు.పని నిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించ లేదు.దీంతో చుట్టూ పక్కల వెతికారు.శుక్రవారం ఉదయం వెతుకుతుండగా తండా సమీపంలో అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి రామ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఉపాధి జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలి

వెంకటాపూర్ ఏపీఓ ఎం రాజు





**అక్షర విజేత, వెంకటాపూర్ (రామప్ప) :** వెంకటాపూర్ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో 100 రోజుల ఉపాధి హామీ పథకానికి సంబంధించిన జాబ్ కార్డులు కలిగిన ఉపాధి వేతన కార్మికులు తమ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తప్పనిసరిగా ఈ కెవైసి అప్డేషన్ చేయించుకోవలసిందిగా మండల ఏపీవో మాలోత్ రాజు ఉపాధి కార్మికులను కోరారు. శుక్రవారం రోజున మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లతో కలిసి ఈ కేవైసీ ఎలా చేస్తున్నారని పరిశీలించారు. అనంతరం రాజు ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ఈ కేవైసీ అప్డేషన్ చేయించుకోని కూలీలు ఇకపై ఉపాధి హామీ పథకం కింద పనులకు హాజరు కావడం లేదా పనులు పొందడం సాధ్యంకాదు అని అన్నారు. కూలీలకు వ్యక్తిగత పనులకు సాంక్షన్ చేయడం కూడా కుదరదు అని అన్నారు. మండలంలోని ప్రతి జాబ్ కార్డు దారులు తమ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ ను వెంటనే సంప్రదించి ఈ కేవైసీ అప్డేషన్ పూర్తి చేయించుకోవాలి అని తెలిపారు.చనిపోయిన వ్యక్తుల పేర్లు, పెళ్లయి అత్తగారింటికి వెళ్లిన మహిళల పేర్లు మొదలైన వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేసి జాబ్ కార్డు నుండి తొలగించుకోవలసిందిగా కోరారు. అదేవిధంగా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు అందుబాటులో ఉండి ఈకేవైసీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈసీ జనగాం సురేష్, టి ఏ లు రాజేష్ సురేష్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు కూలీలు పాల్గొన్నారు.

# సిఎంకు వినతి పత్రం అందించిన టీఎన్జీవో ఎంప్లాయిస్ జెఎసి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డిని కలెక్టరేట్ లో హెలిప్యాడ్ వద్ద ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ టీఎన్జీవోస్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు సిఎంను టీఎన్జీవోస్ పక్షాన పట్టుదీక్ష వస్త్రంతో సన్మానించి పూల బొకే అందజేసి సాదరంగా ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రెవెన్యూ ఫోరం జిల్లా అధ్యక్షులు రమన్, రెవెన్యూ ఫోరం జిల్లా సహాధ్యక్షులు శ్రీనివాస్ రావు, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఇందిర, శ్రీవేణి, విజయలక్ష్మి, సునీల్,స్వామి, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డితొ పాటు సలహాదారుల వనమాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తికి నివాళులర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. శుక్రవారం హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసు అధికారులు పటిష్ఠ బందోబస్తు మధ్య ఆహ్వానించారు. అనంతరం కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేముల నరేందర్ రెడ్డి, మొహమ్మద్ అలీ షబ్బీర్,



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్, రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవాత్రి అనిల్, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఎఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,



ఉమ్మాజీ నరేష్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకుని, హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి









**బాలసాని సన్యాసయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**నిర్వాహకులైన మాజీ ఎమ్మెల్సీ బాలసానికి అభినందన.**

**కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన రామసహాయం.**

**అక్షర విజేత ఖమ్మం:-** నేటి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బాలసాని సన్యాసయ్య మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి.. వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచే నచ్చిన క్రీడలో సాధన చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని, ప్రపంచంతో పోటీపడేలా నూతన క్రీడా విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గెలుపోటములను పట్టించుకోవద్దని.. ఆత్మవిశ్వాసంతో, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఇంత చక్కటి టోర్నీని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ను ఎంపీ అభినందించారు. అసోసియేషన్ బాధ్యులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోడీవైఎస్ఓ సునీల్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ రవి మారుతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల



చంద్రశేఖర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, టీపీసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించిన వారిపై నిరసన చేసే బీసీ నాయకులు అక్రమ అరెస్ట్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బీసీ42% రిజర్వేషన్లను వ్యతిరేకించిన రెడ్డి జాగృతి నాయకుల పై అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్ట పద్ధతి ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపద్ధతిలో పోకుండా తప్పుడు మార్గంలో కుట్రపూరితంగా వెళ్లి హైకోర్టుకు పోవడానికి అవకాశం కల్పించి అదే రెడ్డి సామాజిక వర్గంతో కేసులు వేయించడం వల్ల నిన్నటి రోజున 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని బీసీ సంఘాలన్నీ కూడా ఒక నిర్ణయానికి వచ్చి బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లిన వారిపై తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టి రెండు సంవత్సరాలు అయినా కూడా పట్టించుకోకపోవడం వల్ల బీసీ సంఘాలు అనేక ఉద్యమాలు చేసి ఒత్తిడి తీసుకురావడం జరిగింది. స్థానిక సంస్థలలో బీసీ ఓట్లు పడవని ఉద్దేశంతోటి కుట్రపూరితంగా ఏదో బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని బీసీలను నమ్మబలికించి తుతు మంత్రంగా శాసనసభలో బిల్లు పెట్టి ఈ బిల్లుకు అన్ని పార్టీలు ఆమోదం తెలపడం జరిగింది. కానీ చట్టబద్ధంగా రాజ్యాంగాన్ని మార్చి 9 షెడ్యూల్లో పెట్టే విధంగా ప్రయత్నం చేయకుండా పార్లమెంటు సమావేశాల్లో తమ ఎంపీలను బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మాట్లాడమనీ చెప్పకుండా అఖిలపక్ష కమిటీని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లకుండా జంతర్ మంతర్ లో ధర్నాలు చేసి అట్టి ధర్నాకు రాహుల్ గాంధీ గాని సోనియాగాంధీ గాని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు గాని ప్రియాంక గాంధీ గాని పాల్గొనకుండా బీసీల చెవిలో పూలు పెట్టి నటన చేసి, కేంద్రం కోర్టులో బంతిని వేసి చేతులు దులుపుకొని తప్పుడు మార్గంలో వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి పై ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టులో వేసిన రెడ్డి జాగృతి నాయకులపై నిరసనలు ధర్నాలు చేయమని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు ఉదయం 10 గంటలకు బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ



ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలోనిరసన తెలియచేయడానికి సన్నద్ధం అవుతున్న సందర్భంగా బీసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం ఇట్టి అక్రమ అరెస్టులను బీసీ సమాజం, ప్రజాస్వామ్యులంతా ముక్తకంఠంతో ఖండించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ అరెస్టు అనంతరం మాట్లాడడం జరిగింది. రేవంత్ రెడ్డి మేం చేసినాం కానీ కేంద్రం అడ్డుపడిందని చెప్పి తప్పించుకోవడం కాదు చట్టపరంగా రాజ్యాంగబద్ధంగా వెళ్లి తే 42% బిసి రిజర్వేషన్లు అమలు చేయవలసి వస్తుందన్న ఉద్దేశంతో కడుపులో కత్తులు పెట్టుకొని బీసీలను కౌగిలించుకొని నటిస్తూ బీసీలను మోసం చేస్తూ అయోమయనికి గురి చేస్తున్నాడు. ఇది బీసీ ప్రజలంతా గమనిస్తున్నారు తప్పుడు మార్గంలో పోయి ఇతరులపై నెట్టి వేయడం సమాజమంతా అమాయకులు కారన్ని గమనించాలి ముఖ్యమంత్రి గారు. రాజ్యాంగబద్ధంగా రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్ లో ఉన్న తర్వాత ఆర్డినెన్సు జీవోలు తేవడం హైకోర్టు తప్పు పట్టింది. కులగనన చట్టబద్ధంగా చేయకుండా డెలిగేషన్ కమిషన్ రిపోర్ట్ డాటా ను డెమోలో పెట్టకుండ హైకోర్టులో స్టే వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యావరించింది బీసీలపై చిత్త శుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి , రాష్ట్రపతి వద్దకు తీసుకెళ్లి మెప్పించి పార్లమెంటులో తమ ఇండియా కూటమినీ కూడా మద్దతు చెప్పించుకుని పార్లమెంటులో రాజ్యాంగాన్ని సవరించి 9 షెడ్యూల్లో పెట్టించి చట్టబద్ధత కల్పించి నా తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. లేకుంటే బీసీలంతా ఏకమై రెడ్డి కో హటావో -బీసీ రిజర్వేషన్ కో బచావో నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, కోడి లింగయ్య యాదవ్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు తదితరులు ఉన్నారు.

# ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 69 వ మండల స్థాయి ఎస్జిఎఫ్ కోకో కబడ్డీ వాలీబాల్ పోటీలు







**అక్షరవిజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిది :** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో ఏఎంఆర్ ట్రస్ట్ వారు స్పాన్సర్ చేస్తున్న 69 మండల స్థాయి ఎస్జీఎఫ్ కోకో కబడ్డీ వాలీబాల్ గర్ల్స్, బాయ్స్ జూనియర్ సీనియర్ లెవెల్ విజేతల బహుమతుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఈ క్రీడా పోటీల్లో మండలానికి చెందిన 15 పాఠశాలలకు సంబంధించి 450 మంది విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం జరిగింది. మధుసూదన్ రెడ్డి, గారు మాట్లాడుతూ విద్య క్రీడలకు సంబంధించి విద్యార్థులకు ఎలాంటి సహాయం కావాలన్నా నేనున్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ఏంఈవో లక్ష్మణ్నాయక్, మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, లింగం, నాయకులు సుభాష్ రెడ్డి, రాహుల్,కిషోర్,గౌరీశ్వర్ రఫీక్, శ్రీనివాస్,సూర్య,,శ్రీనివాస్,శేఖర్ మాధవరెడ్డి,సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# బాలికల కళాశాలలో పనులను పరిశీలించిన ఇంటర్ విద్యా అధికారి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సివిల్ మరమ్మత్తు పనులు, ఎలక్ట్రిఫికేషన్, శానిటేషన్ మరమ్మత్తు పనులను జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనులను ఆయన స్వయంగా తిరుగుతూ పరిశీలించారు. ప్రిన్సిపల్ బుద్ధిరాజు ఆధ్వర్యంలో కళాశాలలో చేపడుతున్న సివిల్ పనులను పటిష్టంగా నిర్వహించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో తరగతి గదులలో చిన్నచిన్న మరమ్మతులు, విద్యుత్ మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి అన్నారు. అలాగే సి.ఎస్.ఐ జూనియర్ కళాశాల, జిల్లాపరిషత్ రోడ్ లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆకస్మిక తనిఖి చేశారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బోధనేతర సిబ్బందితో సమావేశమై విద్యార్థుల అపార్, యుడైస్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.



# మల్కాజ్గిరిలో తెలంగాణ బెల్లం చాయ్ దుకాణం ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం తెలంగాణ బెల్లం చాయ్ దుకాణం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమకు తాము ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం సమాజానికి ఆదర్శం, ఇలాంటి ప్రయత్నాలు ఇతర యువతకు స్ఫూర్తి కలిగిస్తాయని అన్నారు. నిర్వాహకుడు అరుణ్‌ను అభినందిస్తూ, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడమే నిజమైన అభివృద్ధిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జె.ఎ.సి వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, ఉపేందర్, అనిల్, నరేష్, జనార్ధన్, నవీన్, రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# అనుమాన స్పధంగా మహిళా మృతి



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గుడెబల్లూరు గ్రామానికి చెందిన దండు శంకరమ్మ భర్త దండుపాండు ,వయసు 43 అను మహిళ గ్రామ శివారులో మేకలు కాస్తూ ఉండగా గుండెపోటుతో మృతి చెందినది అని మృతురాలి కుమారుడు రాము ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు

# కాంట్రాక్టు ఉద్యోగులకు దీపావళి బోనస్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు బోనస్ ఇచ్చేందుకు సీఈవో మధుకర్ నాయక్ నిర్ణయించారు. ఈ దీపావళి పండుగ నుండే ఉద్యోగులకు బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు, కార్మిక సంఘాల నేతలు వర్షం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ లోని పికెట్ పార్కులో జనరల్ బాడీ సమావేశం నిర్వహించగా కార్మిక నాయకుడు పీటర్ దొరై రాజు ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక చట్టాలు, అమలుపై అవగాహన కల్పించారు. ప్రతి మూడు నెలలకోసారి జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని, రెండువేల పైచిలుకు ఉద్యోగాలు చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని, ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని స్పష్టం చేశారు. మరోవైపు ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లించాలని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు కార్యదర్శి నరసింహ, కాంట్రాక్టు ఉద్యోగుల అధ్యక్షుడు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరుశురాం, సానిటరీ సూపరిండెంట్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రక్త పరీక్ష శిబిరం



**అక్షరవిజేత,రామకుప్పం :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం చేపడుతున్న ఉచిత రక్త పరీక్ష శిబిరం రామకుప్పం మండలంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు, శుక్రవారం మండల పరిధిలోని ఉస్సీగాని పల్లి పంచాయతీ కేంద్రంలో విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వందలాది మంది ప్రజలకు మరియు చిన్నారులకు వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి వారికి సూచనలు మరియు సలహాలు అందించారు రక్త నమూనాలను పరిశీలించి రోగులకున్న వ్యాధులను గుర్తించి వారికి తగువిధంగా చికిత్సలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి సులోచన గుర్రప్ప, సీనియర్ నేత యూనిట్ ఇంచార్జ్ రామమూర్తి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు మణేష్ నాయుడు, విజలాపురం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పూజిత, సిబ్బంది బాలు, గ్లోరియా, సరస్వతి, ప్రేమ, లీలమ్మ, షణ్ముగం ,లోకేష్ ,భారతమ్మ, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మిత్రుని కూతురు వివాహానికి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోనిచేల్పూర్ గ్రామంలో మూల సదయ్య కూతురు సుస్మిత వివాహ సందర్భంగా చిన్ననాటి మిత్రులు తమ మిత్రుని కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం 30 వేల రూపాయలు అందించడం జరిగింది. 1995 -96 సంవత్సరంలో 10వ తరగతిలో తమతో చదువుకున్న మిత్రుడు గోపాలపురంలో ఉంటుండగా కూతురు వివాహం చెల్పూర్ చర్చిలో జరిపించిన సందర్భంగా మిత్రులందరికీ ఆర్థిక సహాయం అందించమని తెలిపారు. ఈ వివాహ కార్యక్రమానికి హాజరైన మిత్రులు ఎండి బాబా, కోరే రమేష్, పసునూటి బాలరాజు,ఓల్లాల కృష్ణ, తమ్మినేని రామారావు, బోయిని సాంబయ్య, కుక్క ముడి బాబు మిత్ర బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాట నిలబెట్టింది



## నవీన్ యాదవ్‌కు అవకాశం

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మాటను నిలబెట్టుకుంది. స్థానిక నేతకు అవకాశం కల్పిస్తామని ముందు చెప్పినట్లుగా ఆ మాటకు కట్టుబడింది. మరోవైపు బీసీలకు అధిక ప్రాధాన్యతమిస్తామని మొదటినుండి చెబుతూ వచ్చిన



కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికల్లో బీసీ నాయకుడు నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బిజెపి ముందు పెను సవాలను పెట్టినట్లే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో మొత్తం నలుగురు పేర్లు తెర మీదికి వచ్చిన.. చివరి నిమిషంలో ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు నవీన్ యాదవ్ కు మొగ్గుచూపడంతో ఆయనకు టికెట్ దక్కింది.

**బీసీ నేతకు ప్రాధాన్యత**

సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న నవీన్ యాదవ్ కు బిసి నినాదం ఈ ఉప ఎన్నికల్లో కలిసి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నినాదం మారు మోగుతున్న విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుంది అని చెప్పి హామీ ఇచ్చింది ఉప ఎన్నికల్లో ఆ మాటను నిలబెట్టుకోవడానికి నవీన్ యాదవ్ కు అవకాశం కల్పించింది అని చెప్పక తప్పదు. నవీన్ యాదవ్ కు ఉప ఎన్నికల బంగారు బాతు గుడ్డు లాంటిది. దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఆయన పైన ఉంది. ఈ విధంగా ముందుకు వెళ్తారు విజయం సాధిస్తారా లేదా అన్నది నవీన్ యాదవ్ తీసుకునే నిర్ణయాలు ఆయన వేసే అడుగులు నిర్ణయిస్తాయి. గత కొన్ని రోజులుగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు అవి ఫలించి అభివృద్ధి చెంది విస్తరిస్తాయా? లేదా అన్నది ఈ ఎన్నికల ఫలితాల్లో వెల్లడి కానుంది. కాంగ్రెస్ పార్టీ నవీన్ వైపు ఉంటే, మాజీ ఎంపీ అంజని కుమార్ యాదవ్ సైతం బరిలో నిలుస్తారని వార్తలు వినిపి స్తున్నాయి. ఇది కాస్త కాంగ్రెస్ పార్టీకి నవీన్ యాదవ్ కు ఇబ్బంది కరమైన అంశం.కాని చివరి నిమిషంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, ఢిల్లీ నేతలు అంజనీ కుమార్ యాదవ్ బుజ్జగిస్తే వెనక్కి తగ్గేందుకు అవకాశం ఉంది. కానీ అంజనీ కుమార్ తన పట్టు వీడక ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు చిక్కులు తప్పవు. మరోవైపు అంజనీ కుమార్ పై పార్టీ క్రమశిక్షణ పేరుతో చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఆయన ఇంత పెద్ద సాహసం చేస్తారా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది

# ఎన్నికల హామీల్లో ప్రకారంగానే 42 శాతం బీసీ రిజర్వేషన్

### విలేకరుల సమావేశంలో బి సి నాయకులు కమర్తపు మురళి





**అక్షర విజేత ఖమ్మం:-** కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కేబినెట్ లో ఆమోదం పొందుపరిచి బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టిందని కార్పొరేట్, బీసీ సంఘం నాయకులు కమర్తపు మురళీ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారంగానే 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ బీసీ రిజర్వేషన్ కు అడ్డుపడుతుందని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా బీసీ రిజర్వేషన్ బిల్లు ఆగే ప్రసక్తే లేదని అయన తెలిపారు. కేబినెట్ లో మంత్రులు బీసీ రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరిగిన తర్వాత కోర్టులో పిటిషన్ వేసి వాదులను వినిపించి బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించుకుంటామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ జోహార ఫాతిమా, మార్కెట్ కమిటీ చైర్మన్ యారగర్ల హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి పట్టణశాఖ అధ్యక్షులు ధనిశెట్టి బాబి జన్మదిన వేడుకలు

### శాలువాతో సత్కరించిన అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర రావు



**అక్షర విజేత పాయకరావుపేట :** వైఎస్ఆర్సిపి పట్టణశాఖ అధ్యక్షులు దనిశెట్టి మహేష్ (బాబి) జన్మదిన వేడుకలు పట్టణంలోని తన స్వగృహం వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. బాబి పుట్టిన రోజు సందర్భంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి అక్కడకు విచ్చేసిన అతిధులు అభిమాన గణానికి అందజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన అన్నవరం దేవస్థానం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర రావు అభిమాన యువ నేత వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు దినిశెట్టి బాబీకి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేసిన మీదట శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు, బందుగణం, స్నేహితులు, అభిమానులు పలువురు వైసీపీ పట్టణ యువనేత బాబికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైద్యచికిత్స నిమిత్తం ఎల్.ఓ.సి. ని అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా: సంజయ్ కుమార్



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన తోగిటిలత మూత్రపిండాల(కిడ్నీ)సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండగా, స్థానిక నాయకులు గ్రామమాజీ సర్పంచ్ రాజమౌళి ఆమె ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా:ఎం. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆయన తక్షణమే స్పందించి భాగ్యనగర్ లోని (హైదరాబాద్) నిమ్స్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స కొరకై 2 లక్షల 50 వేల రూ:ల ఎల్ఓసిని శుక్రవారం రోజున లతకు కుటుంబసభ్యుల సమక్షంలో అందజేశారు. ఎల్.ఓ.సి. కి కృషిచేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానికనాయకులు రాజమౌళి, రమేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె.యాకూబ్



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం మాజీ సర్పంచ్ వేముగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె.యాకూబ్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు అసెంబ్లీలో చర్చ జరిపి బిల్లును ఆమోదించి గవర్నర్‌కి పంపిందని, అయితే కేంద్రం కావాలనే ఆ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేస్తోందని యాకూబ్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే బీసీ రిజర్వేషన్ బిల్లును నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు. “నూటికి 85 శాతం బీసీలు ఉన్న రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకూడదనే సాకుతో బీజేపీ కుట్ర పన్నుతోంది. బీసీలపై బీజేపీకి ఉన్న ప్రేమ ఎంతనేది ప్రజలు తెలుసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు” అని యాకూబ్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, చిన్నచిత పనులు చేయించుకోవడానికి కూడా పంచాయతీ కార్యదర్శులు లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలోనూ బీసీలకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి అంజయ్య, కొనతం కిష్టయ్య, కె.వీరయ్య, వట్టికూటి వీరయ్య, పోలంపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సునీత గోపినాథ్ విజయం కోసం కృషి చేయాలని పిలుపు

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత గోపినాథ్ ని గెలిపించాలని ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, ఓటర్లను చైతన్యపరిచారు. ప్రచార కార్యక్రమం లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ నేతాజీ నగర్‌లోని మజీద్ వద్ద ముస్లిం సోదరులను కలుసుకుని, ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ కెసీఆర్, కేటీఆర్నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే సునీత గోపినాథ్ విజయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ సలీం బాయ్, మహమ్మద్ అజీమ్, మహమ్మద్ హజార్ ముస్తాక్, మొహమ్మద్ సలీం, 119వ డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, పోచయ్య, దినేష్ బాయ్, షర్ఫు, సోఫీ తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన కొండపల్లి శేషు ప్రసాద్

### టీజీవోస్ అసోసియేషన్ ఖమ్మం





**అక్షర విజేత :** అక్టోబర్ 10 న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర కార్యవర్గ సమావేశం మెదక్ జిల్లా ఏడుపాయల లో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మాజీ జిల్లా కోశాధికారి కొండపల్లి శేషు ప్రసాద్ నీ టీజీవో కేంద్ర సంఘ కార్యవర్గలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైనట్లు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి శేషు ప్రసాద్ కి టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర సంఘంలో ఖమ్మం జిల్లాకి ప్రాతినిధ్యం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యవర్గ సమావేశానికి ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హాజరైనారు. రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన శేషు ప్రసాద్ కి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏలూరు శ్రీనివాసరావు కి ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ కి కొండపల్లి శేషు ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుకున్నదేవత మూర్తుల విగ్రహాలు

### కార్తీక మాసంలో ప్రతిష్టాపన మహోత్సవం





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటిశ్రీపట్టాభిసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. రామాలయంలో కార్తీక మాసంలో నిర్వహించనున్న గణపతి,శివలింగ ,నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేయనున్న దేవత మూర్తుల విగ్రహాలను ఆలయంలోకి చేర్చడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించనున్న ప్రతిష్టాపన మహోత్సవానికి సంబంధించిన దేవతా మూర్తుల విగ్రహాలను ఆలయ వద్దకు చేర్చడం జరిగిందని ఆలయంలో ప్రతిష్టాపన చేయనున్న శివలింగాన్ని ఎంతో ప్రసిద్ధిగాంచిన కాశి క్షేత్రం నందు నర్మద నదిలోతయారైన శివలింగాన్ని ఆలయం వద్దకు చేర్చడం జరిగిందని, దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో వైభవోపేతంగానిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిష్టాపనలో భాగంగా గ్రామంలోని ప్రజలందరూ కూడా వారి ఆడబిడ్డలను పిలుచుకొని వారికి చీరసారతో ఒక పండగలాగా జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారి శంకర్,మూల శ్రీనివాస్ గౌడ్,బటిక స్వామి, మాదాసు అర్జున్ ,పాండవుల భద్రయ్య, భద్రయ్య, బూర రాజగోపాల్, ఉయ్యాలబిక్షపతి ,రామస్వామి,గోరంట్ల రాజయ్య,మోటపోతుల రాజన్న గౌడ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా స్టడీ మెటీరియల్ పంపిణీ





**అక్షర విజేత, గణపురం :** గణపురంకాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానిసహితగణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పోషకులు, గోశాల నిర్మాణ,నిర్వహణ దాతలు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆల్ ఇన్ వన్, మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం అందజేశారు.మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,బాలికలవసతి గృహం మేట్రిన్ జి మాధవి చేతుల మీదుగా రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేశారు.గత 20 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థినిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ ల రాజ్యధికార కలను కాలరాయలని చూస్తున్న ప్రతి పక్ష పార్టీలు

### బాణాల శ్రీనివాసరావు ఓబిసి ఖమ్మం జిల్లా చైర్మన్



**అక్షర విజేత ఖమ్మం:-** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీ లను రాజ్యాధికారానికి దగ్గర చేయాలనే దృఢ స ఖల్పం తో ప్రత్యేక జి.ఓ తీసుకువచ్చి బీసీ లకు మేలుచేయాలనీపూనుకుంటే.. ప్రతిపక్ష పార్టీలైన బి ఆర్ ఎస్ -బి జె పి పార్టీలు కుమ్మకై న్యాయస్థానాలను అడ్డుపెట్టుకుని కోర్ట్ లో కేసు లు వేసి బీసీ ల రాజ్యాధికార కలకు అడ్డం పడుతున్నాయని సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అన్నారు.. గత ప్రభుత్వం 59% రిజర్వేషన్ సీలింగ్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టికల్ 9 ద్వారా అట్టి సీలింగును ఎత్తి వేడి మరీ 42% రిజర్వేషన్ తో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేస్తే ప్రతిపక్షాలు కోర్టుల ద్వారా అడ్డుకుని బీసీ లపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు.బీసీల 42% రిజర్వేషన్ పై హైకోర్టు స్టే విధించి 4 వారాలు వాయిదా వేయడాన్ని బీసీ సమాజం ముక్త కంఠం తో ఖండిస్తుందనీ అన్నారు.. బీసీ లపై ప్రతిపక్ష పార్టీలు కుట్రలు పన్ని మా నోటి కాడ ముద్దను లాక్కొవాలని చూస్తే రాబోయే ఎలక్షన్స్ లో డిపాజిట్ లు కూడా దక్కనివ్వమని, కోర్టు ల్లో వేసిన కేసులను ఉప సంహిరించుకోకపోతే బి ఆర్ ఎస్ ఐ బి జె పి లను చీల్చి చెండాడుతామని, బీసీ సమాజం ప్రతిపక్ష పార్టీ లను హెచ్చరిస్తున్నది.. కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దృడంగా నమ్ముతున్నాం అని, నిజమైన బీసీ ల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి..



**అక్షర విజేత, ఉప్పల్ కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందచేశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా మండలలో నెలకొన్న భూ వివాదాలకు సంబంధించిన పలు విషయాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యా సంస్థలకు కావాల్సిన భూములను కేటాయించాలన్నారు. ఈ అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టుగా చెప్పారు.

# సెల్ ఫోన్ వాడకంతో పిల్లల్లో పెరుగుతున్న మానసిక ప్రభావం

## పిల్లలపట్ల తల్లిదండ్రుల జాగ్రత్త వహించాలి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పిల్లలలో సెల్ఫోన్ల ప్రభావం అధికంగా ఉందని దీంతో వారిలో తెలియకుండానే మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల తల్లిదండ్రులు వారి సమస్య ప్రారంభ దశలోనే డాక్టర్లకు చూయించి సరైన చికిత్స పొందడం ఎంతైనా అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఉదయభాస్కరరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం రోజు నిజామాబాద్ నగరంలోని జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఉదయభాస్కరరావు పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సెల్ఫోన్ అనేది అందరికీ సమస్యగా మారిందని ఫోనులో నెగిటివ్ కాంటెంట్ చూస్తే మెదడు నెగిటివ్ గా మారుతుందని, పాజిటివ్ కాంటెంట్ చూస్తే మెదడు పాజిటివ్ గా మారుతుందని ఆయన చెప్పారు. ముఖ్యంగా పిల్లలలో సెల్ఫోన్ ప్రభావం అధికంగా ఉందని వారికి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల తల్లిదండ్రులు వారి సమస్య ప్రారంభ దశలోనే డాక్టర్లకు చూయించి సరైన చికిత్స పొందాలని ఆయన కోరారు. అదేవిధంగా మహిళా సెక్స్ వర్కర్లకు వృత్తిపరంగా ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయని, వారికి అండగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిలుస్తుందని, మహిళా సెక్స్ వర్కర్లకు సుమారు 250 మందికి ప్రతినెల ఉచితంగా ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. అదేవిధంగా మానసిక వికలాంగుల పిల్లలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటారు అని కావున వారిని సరైన సమయంలో మానసిక వైద్య నిపుణులకు చూయించి వారికి కావాల్సిన చికిత్సను పొంది




వారి భవిష్యత్తు కోసం అవసరమైన సేవలను పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది నేటి సమాజంలో అందరికీ అవసరమే అన్నారు. మానసిక సమస్య చిన్నగా ఉన్నప్పుడే దాన్ని అశ్రద్ధ చేయకుండా వైద్య నిపుణుల సహాయాన్ని తీసుకొని పూర్తి ఆరోగ్యంగా ఉండాలన్నారు. మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో చాలా అపోహలు ఉన్నాయని అపోహలను తొలగించుకొని ప్రత్యేక చికిత్స పొందినట్లయితే పూర్తి ఆరోగ్యంగా మారవచ్చున్నారు నేటి సమాజంలో చాలామంది యువత కల్తీకల్లుకు బానిసై అది మానేయగానే ఫిట్స్ లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని దీన్ని ఏదో పెద్ద వ్యాధిగా భావించకుండా త్వరగా మానసిక వైద్య నిపుణులు సంప్రదించి ఆరోగ్య సంబంధ చికిత్స, సూచనలు పొందాలన్నారు. మానసిక వికలాంగుల కోసం జిల్లాలో స్నేహ సొసైటీ చాలా కృషి చేస్తుందని వారిని ఆయన అభినందించారు. మానసిక వికలాంగులకు విద్య,వైద్య సౌకర్యాలు అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు




డాక్టర్ రవితేజ, డిచ్పల్లి సిడిపిఓ జ్యోతి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, అడ్వకేట్ ఆశా నారాయణ, స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు, మానసిక వికలాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మహిళా సెక్స్ వర్కర్లు, స్నేహ టి ఐ సిబ్బంది, ప్రత్యేక పాఠశాలల సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సోమవారం నుంచి 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్**

**నగర వ్యాప్తంగా రోడ్లను పూర్తిగా శుభ్రం చేయాలి**

**100 శాతం డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి**

**ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ**

**15 రోజులలో ప్రధాన రహదారులపై గుంతలను తొలగించాలి**

**పారిశుధ్ద్య నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్ద్య నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్ద్య నిర్వహణ చేపట్టేందుకు సోమవారం (అక్టోబర్ 13) నుంచి ప్రత్యేక పారిశుధ్ద్య డ్రైవ్ 10 రోజుల పాటు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయాలని, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జవాన్ నుంచి సహాయ కమీషనర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక పారిశుధ్ద్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు



తీయాలని, ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు లేబర్, ఎక్విప్మెంట్ అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. జవాన్ వారీగా రోజుకు ఏ ప్రాంతంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లు శుభ్రం చేస్తున్నారు తెలియజేసేలా ప్రొఫార్మా తయారు చేయాలని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ సందర్భంగా శానిటేషన్ జవాన్, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జవాన్ తన పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఉదయం సకాలంలో రిపోర్ట్ చేసేలా చూడాలని, అందరికంటే ముందే జవాన్ వచ్చి ఫీల్డ్ లో ఉండాలని, వార్డు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన




పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో ఉన్న ఖాళీ స్థలాలను 100 శాతం శుభ్రం చేయాలని, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ ఇసుక, కంకర వంటి నిర్మాణ పదార్థాలు ఉండటానికి వీలు లేదని అన్నారు. నగరంలో ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లను నీటితో కడిగి శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో హోటల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థలు బయట ఎక్కడైనా చెత్త వేసినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ద్వారా వచ్చిన మార్పు స్పష్టంగా తెలియజేసేలా రికార్డు మెయింటెయిన్ చేయాలని అన్నారు. ప్రతి చోట శుభ్రం చేయడానికి ముందు, తర్వాత పరిస్థితులను వివరించేలా ఫోటోలు తీయాలని అన్నారు. 10 రోజులకు సంబంధించి జవాన్ కు కార్యాచరణ అందించాలని అన్నారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్



## సమావేశాలు జయప్రదం చేయండి!

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ఈనెల 17,18 తేదీల్లో తాడేపల్లిగూడెంలో జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి ఏరియా కమిటీ సమావేశం శుక్రవారం కడకట్లలో కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షతన జరిగింది. డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న దాదాపు 3 లక్షల మంది ఎఐటియుసి అనుబంధ సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, పీఆర్సీ కోసం సిబ్బంది ఎదురు చూస్తున్నారని , ఉద్యోగ కార్మిక సమస్యలు కూటమి ప్రభుత్వ అజెండాలోకి రాకపోవడం విచారకరమని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి అనుబంధ సంఘాలు, నిరంతర పోరాటాలు సాగిస్తున్నాయనీ , వీటిని సమీక్షించుకుని భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించేందుకు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు తాడేపల్లిగూడెంలో జరుగుతున్నాయని సోమసుందర్ వివరించారు. భవన నిర్మాణ కార్మికులు , మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఇటీవల పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని, వాటిని ముందుకు తీసుకొని పోవడానికి ఎఐటియుసి కృషి చేస్తున్నదని అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మికసంఘాలకు రాష్ట్రంలో సారథ్యం వహించే అత్యున్నత విధాన నిర్ణాయక సంస్థ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈనెల 17,18 ,తేదీల్లో తాడేపల్లిగూడెంలో నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. వివిధ సంఘాల్లో రాష్ట్రస్థాయి నాయకత్వ బాధ్యతలు వహిస్తున్న 167 మందో నియర్ నాయకులు కౌన్సిల్ సమావేశాలకు తాడేపల్లిగూడెం తరలి రానున్నారని ఆయన తెలిపారు. కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యాచరణను రాష్ట్ర కౌన్సిల్ ఖరారు చేస్తుందని సోమసుందర్ తెలిపారు. ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ పాతికేళ్ల తర్వాత ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు తాడేపల్లిగూడెంలో జరుగుతున్నాయని , కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని ఆయన కార్మికులకు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడారు.

# ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**కరపత్రాన్ని ఆవిష్కరించిన దేవరకొండ ఆర్.డి.ఓ రమణారెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బుర్రి వెంకన్న**

**అక్షర విజేత, దేవరకొండ :** హైదరాబాదులోని శాంతి చక్రా లో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 19వ తారీఖున హైదరాబాదులోని శాంతి చక్ర బిల్డింగ్ మూడో అంతస్తుల జరుగుతున్నందున ఈ యొక్క మహా సభలను దళిత సంఘాలు బహుజన సంఘాలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు విద్యార్థిని విద్యార్థులు సమావేశానికి హాజరై విజయవంతం చేయుటకు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర మహాసభ కరపత్రికను నల్గొండ జిల్లా దేవరకొండ ఆర్. డి.ఓ.రమణారెడ్డి. ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న.చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా




తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మహత్తర సామాజిక స్వతంత్ర చట్టబద్ధత కలిగిన సమస్త అన్ని వర్గాల వారికి సమన్యాయం కోసం భారత రాజ్యాంగ హక్కుల సాధనకోసం కోసం పనిచేసే ఈ సామాజిక ఉద్యమ సమస్త ప్రజల హక్కుల రక్షణను కోరే మహత్తర కార్య కరపత్రాన్ని విడుదల చేయడం చాలా సంతోషకరమని, భారత రాజ్యాంగ హక్కులను ప్రతి పౌరునికి భారత రాజ్యాంగంలో కల్పించినటువంటి హక్కులను పరిరక్షించే మాత్ర శక్తి గల సుశిక్షితులైన దళ్ కార్యకర్తలతో నవ సమాజ నిర్మాణం కోసం పరితపించే స్వాతంత్ర సామాజిక ఉద్యమంగా భావించి ప్రతి పౌరుడు నడుం బిగించి భారత రాజ్యాంగం పరిరక్షించుకోవడం కోసం మహనీయుల ఆశయాలను సాధించుట కోసం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అంబేద్కర్ చేత స్థాపించిన బడిన మాత్ర ఉద్యమానికి మద్దతున్నిచ్చి, శక్తివంతమైన దళ్ నేతలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న తో పాటు నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదారి ప్రసాద్ పీఏ పల్లి మండల ఉపాధ్యక్షులు చేపూరి లక్ష్మయ్య కొత్త మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అక్షర విజేత,ప్యాపలి :** మండలం చంద్రపల్లి ప్రాథమిక పాఠశాలలో గత 4 సంవత్సరాలుగా పనిచేస్తూ ఇటీవలి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు జయంతి,మురళీమోహన్ లను చంద్రపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈరోజు సన్మాన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్వారా బాషా సార్ మాట్లాడుతూ సన్మానాలు బాధ్యతలను మరింత పెంచుతాయని,ఇక్కడ ఉన్నంత కాలం ఇద్దరు ఉపాధ్యాయులు చాల బాగా పనిచేశారని,మంచి క్రమ శిక్షణతో పాటు మంచి విద్యను ఇక్కడి పిల్లలకు అందించారనిన్నారు.ఎక్కడకు వెళ్ళినా ఇలాగే పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు.ప్రధానోపాధ్యాయులు అబ్దులు లతీఫ్ మాట్లాడుతూ అతి తక్కువ కాలం వీళ్ళతో కలిసి పనిచేశానని మంచి విలువలు కలిగిన వాళ్ళతో పనిచేసిన తృప్తి కలిగిందని,పిల్లలతో మమేకమై ఉంటూ ఆన్లైన్ పనులన్నీ చక్కగా ఉపాధ్యాయుడు మురళి చేసే వారని ,వారు లేని లోటు కాస్త కష్టమే కానీ ఉద్యోగులకు బదిలీ తప్పని సరి కావున ఎక్కడికి వెళ్లినా బాగా పనిచేసి మంచి పేరు సాధించాలని అన్నారు.జన విజ్ఞాన వేదిక డోన్ డివిజన్ నాయకులు సర్వజ్ఞ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి లో విద్యాబోధన చేసే ఎస్ జి టి ఉపాధ్యాయులు ధన్యులని ఎందుకంటే పునాది బాగుంటేనే ఇల్లు బాగుంటుంది..ఆ పునాది నీ నిర్మించింది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులే అని అందుకే విద్యావ్యవస్థలో వారే కీలకం అని అన్నారు.అనంతరం జయంతి మరియు మురళీ మోహన్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కాంప్లెక్ చైర్మన్ అన్వర్ బాషా సార్ సన్మానించారు. కార్యక్రమంలో రహీం, మదన గోపాల్,అమీర్,సర్వోత్తమ రెడ్డి,కీర్తి చందర్, గోపాల్, మనోహర్, రుక్మిణి, బాషా, మద్దయ్య, మల్లేష్, విశ్వనాథ్ రెడ్డి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ని మర్యాద పూర్వకంగా కలసిన

**దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి నాయకులు గురురాజు దేశాయ్**



**అక్షర విజేత ఎమ్మిగనూరు :** నూతనంగా ఎమ్మిగనూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా భాద్యతలు తీసుకున్న చిరంజీవి ని మర్యాదపూర్వకంగా కలసిన దేశాయ్ నెట్వర్క్ అదినేత బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ . ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ చిరంజీవి తో మాట్లడుచూ ముక్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మరియు సామాన్యప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఖ్షిప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, నందవరం మండల బిజెపి నాయకులు కె శివ, దానియల్ అలాగే నందవరం మండల సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

# వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని బండ రెంజల్ గ్రామంలో వరి పంటలను మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్ పరిశీలించారు. ఇందులో భాగంగా వరిలో మాని పండు తెగులు, పొట్ట కుళ్ళు తెగులు మరియు సుడిదోమ ఉధృతిని గమనించడం జరిగింది. ఈ తెగుళ్ల నివారణకు చేపట్టవలసిన చర్యలను రైతులకు వివరించడం జరిగింది. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఆశిస్తున్న చీడలు మరియు తెగుళ్లు వాటి నివారణ చర్యలు రైతులకు క్రింది విధంగా వివరించడం జరిగింది. మానిపండు లేదా కాటుక తెగులు నివారణకు ప్రొపికొనజోల్ 200 మి.లీ. ఎకరానికి పిచికారి చేసుకోవాలి. పాము పొడ మరియు పొట్ట కుళ్ళు తెగుళ్ల నివారణకు ప్రొపికొనజోల్ 200 మి.లీ. ఎకరానికి లేదా హెక్సాకొనజోల్ 400 మి.లీ. ఎకరానికి పిచికారి చేసుకోవాలి. కంకి నల్లి నివారణకు స్పైరోమెసిఫెన్ 100 మి.లీ. ఎకరానికి లేదా ప్రాపర్గైట్ 400 మి.లీ. ఎకరానికి పిచికారి చేసుకోవాలి. సుడిదోమ నివారణకు పైమెట్రోజిన్ 120 గ్రా. ఎకరానికి లేదా డైనోటెఫ్యూరాన్ 120 గ్రా. ఎకరానికి లేదా ట్రైఫ్లుమెజోపైరిమ్ 90 మంది.లీ. ఎకరానికి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

**వడ్డెబోయిన నరసింహారావు**





**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో గల గాంధీ పార్కులో వడ్డెబోయిన సారథ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్లను నాటినామని తెలియజేయుచున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ బావ సార్ క్షత్రియ మండలి వారు జమ్మి చెట్లను గాంధీ పార్కులో నాటించాలని కోరగా గాంధీ పార్కులో జమ్మి చెట్లను నాటడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం నగరంలోని వివిధ మున్సిపల్ పార్కులలో ఉద్యావన శాఖ అధికారులు అన్ని రకాల మొక్కలతోపాటు జమ్మి చెట్లకు కూడా ప్రాధాన్యత ఇస్తూ విరివిగా పార్కులలో గాని బహిరంగ ప్రదేశాల్లో గాని జమ్మి చెట్లను నాటుటకు కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బావ సార్ క్షత్రియ మండలి అధ్యక్షులు గోజే శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గుజ్జరు రవి, మందిర కమిటీ సభ్యులు గుజ్జరు శ్రీనివాసరావు, మహేంద్రకర్ శ్రీను, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, డివిజన్ నాయకులు అనిశెట్టి గిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్‌లో కబడ్డీ క్రీడా ఉత్సాహం





**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలో జరిగిన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కబడ్డీ విభాగంలో క్రీడాకారులు చురుకైన ఆటతీరుతో ఆకట్టుకోగా, నరెడ్లగూడ గ్రామానికి చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని ముక్కు హారిక జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గౌరవంగా నిలిచింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దండు రాహుల్ గుప్తా, కాంగ్రెస్ నాయకుడు బగారి శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ముఖ్య అతిథి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ %-% గ్రామీణ స్థాయిలో విద్యార్థులు క్రీడలపై చూపిస్తున్న ఆసక్తి అభినందనీయమని, ముఖ్యంగా హారిక వంటి బాలికలు ప్రతిభ కనబరచడం భవిష్యత్తులో మహిళా శక్తిని మరింత ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ధైర్యం, జట్టు భావనను పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం క్రీడలకు మరిన్ని సదుపాయాలు కల్పించి, పాఠశాల స్థాయిలోనే ప్రత్యేక శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

# ప్రశ్నించే తత్వం కొరకే చెకుముకి పరీక్షలు



**అక్షర విజేత,ప్యాపిలి :** పాఠశాలల అనంతరం మండల పరిధిలోని హుస్సేనాపురం ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి మరియు అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన హుస్సేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్వర్ బాషా చేతుల మీదుగా చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం జేవీవీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనను, శాస్త్రీయ దృక్పతాన్ని పెంపొందించడంలో పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. చెకుముకి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సృజనాత్మకత పెరుగుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తోందనన్నారు. సమాజంలో మూఢనమ్మకాలు పోగొట్టడానికి, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి తీవ్ర కృషి చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు రామమూర్తి మాట్లాడుతూ చెకుముకి పరీక్షలు నాలుగు స్థాయిలో జరుగుతాయన్నారు. అక్టోబర్ 18న పాఠశాల స్థాయి, నవంబర్ 1న మండల స్థాయి, నవంబర్ 23న జిల్లాస్థాయి, డిసెంబర్ 12, 13, 14 న రాష్ట్రస్థాయిలో జరుగుతాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల లో చదివే 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రహీం,చంద్రమౌళి,సర్వోత్తమ రెడ్డి,గోపాల్,మల్లేష్,దివాకర్,చార్లెస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక వ్యాధుల పట్ల అవగాహన




**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ లో జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం ను పురస్కరించుకొని జిల్లా మానసిక ఆరోగ్య విభాగం సైకాలజిస్ట్ దొండపాటి రమణాకర్ పాల్గొని విద్యార్థులలో మానసిక వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ,పొగాకు ,ఆల్కహాల్ ,మత్తు పదార్థాల వలన విద్యార్థులు తమ భవిష్యత్ నాశనం చేసుకో రాదని తెలిపారు.ఒత్తిడి అనేది అనేక రకాల మానసిక వ్యాధులకు కారణం అని అన్నారు.విద్యార్థుల మానసిక సమస్యలకు రాష్ట్ర లో టెలి మనస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని 14416 నంబర్ కి కాల్ చేసి విద్యార్థులు వారి మానసిక సమస్యలకు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## జల్సాలకు అలవాటై దొంగతనాలు పరకాల ఏసిపి సతీష్ బాబు




**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** ఆత్మకూర్ పోలీసు స్టేషన్ వరంగల్ పోలీసు కమిషనరేట్ శనివారం రోజు ఉదయం 11.00 గంటల సమయాన కటక్షాపూర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అంతలో ఇద్దరు వ్యక్తు ఒక టూ వీలర్ బండి పై మస్తు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి తిరిగి వెళ్ళిపోతున్న సమయాన అనుమానించిన పోలీసులు పట్టుకొని ఇద్దరు పంచుల సమక్షం లో విచారించగా వారి పేర్లు ఒకరు ఏ వన్ పాశం ప్రణీత్ 23 తండ్రి వెంకన్న, హసన్‌పర్తి ఏ టు తన్ని ముల్లి సాయి మరియు సారి గొమ్ముల లిఖిత వీరంతా చిన్న వయసులోనే జల్సాలకు మరియు మద్యం త్రాగడానికి అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గుళ్ళల్లో ఆత్మకూర్ గూడెపహాడ్ రామాలయం స్వామివారికి అలంకరించిన వెండి బంగారం ఆభరణాలు మరియు నగదు సుమారు వాటి విలువ 40000/- తేదీ 24.06.2025 రోజున మల్లీ వారు ముగ్గురు కలిసి దుగ్గొండి మండలం లోని గిర్ని బావి వద్ద గల ఒక వైన్ షాప్ లో వెంటిలేటర్ కు వున్న గ్రిల్స్ ను కూడా పగులగొట్టి లోపలికి వెళ్లి అందులో కౌంటర్ లో వున్న చిల్లర డబ్బులు సుమారు రూ. 12,000/- మరియు అందులో గల మద్యం బాటిల్లు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ కె.కుమారస్వామి కానిస్టేబుల్ కె శ్రీనివాస్ ని అభినందించారు.రాంపల్లి ఆర్టిసి కాలనీలో ఘనంగా ప్రారంభమైన బావర్చి రెస్టారెంట్

## రాంపల్లి ఆర్టిసి కాలనీలో ఘనంగా ప్రారంభమైన బావర్చి రెస్టారెంట్

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి మల్లారెడ్డి..



**అక్షర విజేత,కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఆర్టిసి కాలనీ దగ్గరలో నూతనంగా ప్రారంభించబడిన బావర్చి రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. మల్లారెడ్డి మాట్లాడుతూ రెస్టారెంట్ లో చూచి శుభ్రతతో పాటు రుచికరమైన ఆహారం తయారు చేసి సమీపంలోని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా సూచి శుభ్రత అనేది ముఖ్యమని సూచించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన "క్రాంతి" కు అభినందనలు తెలిపిన మల్లెల తనయుడు



**అక్షర విజేత ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా :** ఎమ్మిగనూరు పట్టణం, డా. బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో నివాసముంటున్న సీనియర్ రిపోర్టర్ యస్. రాజేష్ బాబు కూతురు యస్. క్రాంతి 2025 సంవత్సరానికి సంబంధించి నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ యందు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో టిడిపి నేత, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు తనయుడు మల్లెల జీవన్ సుశీల్, మాత్ర శ్రీ మెడికల్ ఏజెన్సీ యం.డి.యు.గంగాధర్ లు శుక్ర వారం వారి గృహానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. పేద ఇంటిలో విద్యా కుసుమం వికసించడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రాంతి ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేసి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. మల్లెల గ్రూప్స్ అందరండలు ఎల్లప్పుడు ఉంటాయని భరోసా ఇచ్చారు.

# సమస్యల సాధనకై మా పోరాటం

### విఆర్ఎ లకు పే స్కేల్ జీతాలు ఇవ్వాలి. కాళీ పోస్టులలో ప్రమోషన్లు కల్పించాలి.సిఐటియు డిమాండ్



**అక్షర విజేత,ప్యాపిలి :** విఆర్ఎ లకు పే స్కేల్ జీతాలు ఇవ్వాలని కాళీ పోస్టులలో ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్యాపిలి మండల అధ్యక్ష,కార్యదర్శులు టి.ఓబులేసు,టి.రామనాయుడు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ తలపెట్టిన విజయవాడ అలంకార్ సెంటర్లో ఈనెల 13,14న రిలే నిరాహార దీక్షలు15న జరిగే మహా ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విఆర్ఎలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ భారతి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసిపి పాలనలో విఆర్ఎ లకు జీతాలు పెంచకపోగా డిఎలను ఎత్తివేసి ఒక్కో విఆర్ఎ జీతాలలో 12 వేల నుంచి 14 వేల రూపాయలు కోత విధించారని విఆర్ఎల పోరాట ఫలితంగా 500 రూపాయలు డిఎ ఇచ్చినప్పటికీ జీతాలలో కలపలేదని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పే స్కేల్ జీతాలు,ప్రమోషన్స్,డిఎ జీతంలో కలపడం, నామినీలను విఆర్ఎ లుగా గుర్తించడం, విఆర్వో, వాచ్మెన్, అటెండర్, రికార్డు అసిస్టెంట్,డ్రైవరు,కంప్యూటర్ ఆపరేటర్ తదితర ఖాళీ పోస్టులలో అర్హులైన విఆర్ఎ లకు ప్రమోషన్స్ కల్పిస్తారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి విఆర్ఎలు ఎదురుచూస్తున్నారని అయితే సమస్యలు పరిష్కరించకపోగా నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు,ఇసుక ర్యాంపులు,రైస్ మిల్లుల వద్ద బలవంతంగా డ్యూటీలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు రీ సర్వేల డ్యూటీలు వంటి అదనపు పని భారం మోపినప్పటికీ కనీసం టిఎలు,డిఎలు కూడా ఇవ్వడం లేదని కేవలం రూ.10,500-/లతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. లేబర్ కోడ్స్ రద్దు తో పాటు విఆర్ఎల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడ అలంకార్ సెంటర్ నందు రెండు రోజులపాటు జరిగే నిరాహార దీక్షలు 15న మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఎలు ప్రతాప్, పాండు, నాగేంద్ర, నరసింహ, సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### కరపత్రాన్ని ఆవిష్కరించిన దేవరకొండ ఆర్.డి.ఓ రమణారెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బుర్రి వెంకన్న

**అక్షర విజేత, దేవరకొండ :** హైదరాబాదులోని శాంతి వ్రక్ష లో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 19వ తారీఖున హైదరాబాదులోని శాంతి వ్రక్ష బిల్డింగ్ మూడో అంతస్తుల జరుగుతున్నందున ఈ యొక్క మహా సభలను దళిత సంఘాలు బహుజన సంఘాలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు విద్యార్థిని విద్యార్థులు సమావేశానికి హాజరై విజయవంతం చేయుటకు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర మహాసభ కరపత్రికను నల్గొండ జిల్లా దేవరకొండ ఆర్. డి.ఓ.రమణారెడ్డి. ఈ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మహత్తర సామాజిక స్వతంత్ర చట్టబద్ధత కలిగిన సమస్త అన్ని వర్గాల వారికి సమన్యాయం కోసం భారత రాజ్యాంగ హక్కుల సాధనకోసం కోసం పనిచేసే ఈ సామాజిక ఉద్యమ సమస్త ప్రజల హక్కుల రక్షణను కోరే మహత్తర కార్య కరపత్రాన్ని విడుదల చేయడం చాలా సంతోషకరమని, భారత రాజ్యాంగ హక్కులను ప్రతి పౌరునికి భారత రాజ్యాంగంలో కల్పించినటువంటి హక్కులను పరిరక్షించే మాత్రశక్తి గల సుశిక్షితులైన దళ్ కార్యకర్తలతో నవ సమాజ నిర్మాణం కోసం పరితపించే స్వాతంత్ర సామాజిక ఉద్యమంగా భావించి ప్రతి పౌరుడు నడుం బిగించి భారత రాజ్యాంగం పరిరక్షించుకోవడం కోసం మహనీయుల ఆశయాలను సాధించుట కోసం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అంబేద్కర్ చేత స్థాపించిన బహుజన మాత్ర ఉద్యమానికి మద్దతున్నిచ్చి, శక్తివంతమైన దళ్ నేతలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న తో పాటు నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదారి ప్రసాద్ పీఏ పల్లి మండల ఉపాధ్యక్షులు చేపూరి లక్ష్మయ్య కొత్త మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## బీసీల రిజర్వేషన్స్ పై బీజేపీ,బిఆర్ఎస్ వైఖరి స్పష్టం చేయాలి

### సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి



**అక్షర విజేత:చిగురుమామిడి :** బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ,బిఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రదర్శించకపోవడం దుర్మార్గమని,అణగారిన,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అడ్డుపడుతూ వారిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని,స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా కేంద్రం నుండి రావలసిన మూడు వేల కోట్లకు పై నిధులు నిలిచిపోయాయని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం అందె చిన్న స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధమై ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై కొంతమంది కోర్టుకు వెళ్లడంతో ఎన్నికలు జరుగుతాయా లేదా అనే ఉత్కంఠ ఉందన్నారు, కోర్టు స్టే ఇవ్వడంవల్ల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. స్థానిక సంస్థల హక్కులు హరించబడుతున్నాయని, కేంద్రం 73,74 వ రాజ్యాంగ సవరణ అమలు చేయాలని ఉన్నప్పటికీ ఎన్నికలు జరగకపోవడం మూలంగా 3 వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేయలేక పోయిందన్నారు.ఎన్నికలు నిర్వహించలేదనే కారణంతో నిధులు నిలుపుదల చేసి ఎన్నికలు నిర్వహించడానికి బిజెపి ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు అధికారాలు ఇస్తున్న తరహాలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని గతంలో అనేకసార్లు గత ప్రభుత్వాలకు ఈ ప్రభుత్వాలకు సూచించామన్నారు. ఇప్పటికైనా కేంద్రం బిసి రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం కావాలని, అందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని, తిరిగి చిగురుమామిడి మండలంలో ఎర్రజెండా ఎగురవేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ ప్రాంతంలో సిపిఐ ప్రజాప్రతినిధులుగా ఉన్న సమయంలోనే అభివృద్ధి జరిగిందని, పేదలకు పక్కా ఇండ్లు సాగు త్రాగునీరు వరద కాలువ కోసం అనేక పోరాటాలు చేసింది సిపిఐ అని,ఇంకా వరద కాలువ పనులు (లింక్ కెనాల్స్) పూర్తి కాలేదని, వందల కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ప్రచార ఆర్భాటమే తప్ప అమలు కనిపించడం లేదని అన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీపీఐకి కంచుకోట గాని నిలిచిన చిగురుమామిడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఎంపీపీ, జడ్పిటిసిని గెలుచుకునే దిశగా పార్టీ నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇచ్చినందున ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధం కావాలని, గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉండి పని చేయాలని, పార్టీ గ్రామ శాఖల సమావేశాలు తరచుగా నిర్వహించుకొని అభ్యర్థులను ఎంపిక చేసుకొని ముందుకెళ్లాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,తేరాల సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్,మాజీ మండల కార్యదర్శి ఎలగందుల రాజయ్య,మండల నాయకులు,వరకాల కొండయ్య, గోలి బాపురెడ్డి, ఎం.డి.ఉస్మాన్ పాషా,ఇల్లందుల రాజయ్య, ఎనగందుల రాజు,రాకం అంజవ్వ,మంద ఎల్లయ్య,అల్లేపు జంపయ్య, కాత మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శివాని డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యములో వారము రోజుల ప్రత్యేక శిబిరం










**అక్షర విజేత, హనుమకొండ :** హనుమకొండ, హసన్ పర్తి మండలం స్థానిక భీమారంలో శివాని డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యములో నిర్వహించే ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్, డాక్టర్. ఈసం నారాయణ, మరియు కార్పొరేటర్ జక్కుల రజిత, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.. భీమారంలో బొడ్రాయి ప్రాంతములో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతి అయినా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్, ఈసం నారాయణ, మాట్లాడుతూ విద్యతోపాటు వ్యక్తిగత నిర్మాణం... సమాజ శ్రేయస్సు అవగాహన, సేవ నిరత సాటి వ్యక్తి పట్ల సానుభూతి ఒక ఎన్ఎస్ఎస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు.. ముఖ్యఅతిథిగా వచ్చిన కార్పొరేటర్ జక్కుల రజిత మాట్లాడుతూ విద్య, వినయం, క్రమశిక్షణ, ఓర్పు, నేర్పేది ఎన్ఎస్ఎస్ తోనే ఇవి సాధ్యమన్నారు... శివాని డిగ్రీ కళాశాల చైర్మన్ మరియు సెక్రెటరీ % కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి గౌడ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశం పట్ల భక్తి, సమాజం పట్ల గౌరవం దేశ నాయకుల పట్ల, పెద్దల యందు వినయ విధేయతలు కలిగి ఉత్తమ పౌరులుగా నిలుస్తారని తెలియజేశారు... శివాని డిగ్రీ కళాశాల డైరెక్టర్ డాక్టర్. వడ్డే సురేష్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది విద్యార్థి జీవితంలో ఒక భాగం సేవ తో.. సెల్ఫ్ లెస్ సర్వీస్ ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) చేయాలి ఎందుకంటే, ఇది విద్యార్థులకు సమాజ సేవ ద్వారా వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది. 'సేవ ద్వారా విద్య' అనే నినాదంతో, విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, అక్కడి అవసరాలను తీర్చడానికి, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడానికి ఈ పథకం ప్రోత్సహిస్తుంది.... విద్యార్థుల వ్యక్తిత్వాన్ని, స్వభావాన్ని మెరుగుపరుస్తుంది...సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించేలా, సేవ చేసేలా ప్రేరేపిస్తుంది.....విద్యార్థులను గ్రామీణ లేదా పట్టణ సమాజంతో అనుసంధానించి, అక్కడి సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కార ప్రక్రియలో భాగస్వాములను చేస్తుంది... నేర్పు అభివృద్ధి: కమ్యూనిటీ ప్రాజెక్టుల ద్వారా నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంచుతుంది... పార్యాంశాలతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేయడం ద్వారా విద్యార్థులు వాస్తవ ప్రపంచాన్ని నేర్చుకుంటారు.. ప్రజాస్వామ్య జీవనం మరియు సహకార చర్యల ద్వారా జాతీయ సమైక్యతను పెంపొందిస్తుంది.. శారీరక శ్రమను, మేధోపరమైన కార్యకలాపాలను సమతుల్యం చేయడాన్ని నొక్కి చెప్పింది అన్నారు....కార్యక్రమంలో శివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. నాగర్ల సంజీవ్, శివాని కళాశాల డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్ర మోహన్, రాజు, మురళి, రమేష్, డాక్టర్. శివ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, పోలు రమేష్, లెక్చరర్స్ విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, జ్ఞానేశ్వర్, పవన్, సాయి కృష్ణ, స్వప్న లత, ప్రశాంతి, స్వాతి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల సంస్థ గిడ్డంగుల నిర్వహణ బేష్ గా ఉండాలి









### రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు పేటలో సివిల్ సప్లై గోదాం,హాస్టళ్ళు సహ రేషన్ షాపుల విస్తృత తనిఖీలు

**అక్షర విజేత :** పాయకరావుపేట ప్రజా పంపిణీ వ్యవస్థ నిత్యావసర సరుకుల పంపిణీకి ఉపకరించే పౌరసరఫరాల సంస్థ గిడ్డంగుల నిర్వహణ బేష్ గా ఉండాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు సూచించారు.నిత్యావసర సరుకుల భద్రత,నాణ్యత, సంరక్షణలో మెలకువలు సహ సరఫరా విధి విధానాల పై అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా శు క్రవారం ఆయన నియోజకవర్గం లోని నక్కపల్లి,పాయకరావుపేట పట్టణంలో గల సివిల్ సప్లై గోదాం,హాస్టళ్లు సహ రేషన్ షాపుల విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయన స్థానిక తహసీల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు సహ అధికారులతో కలిసి పట్టణంలో గల మండల స్థాయి సివిల్ సప్లై గిడ్డంగిని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు గోదాములో గల బియ్యం నిల్వలకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. గోదాంలో నిత్యావసర సరుకుల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, సరుకుల సరఫరా వివిధిధానాలు తదితర కీలక అంశాల గురించి గోదాం ఇన్చార్జ్ నాగమణిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన మంగళవారం రోడ్ లో గల ఆరవ నెంబర్ రేషన్ షాప్ సహ పెద్ద పీర్ల పంజా వీధిలోని 40 నంబర్ రేషన్ షాప్ లను తనిఖీ చేసిన మీదట అక్కడి సరుకుల భద్రత విధివిధానాలను పరిశీలించారు. ఆ తర్వాత ఆయన సమీపంలో గల బ్రహ్మానందంలోని బీసీ సంక్షేమ శాఖ బాలికల కళాశాల వసతి గృహం సహ లక్ష్మీ థియేటర్ వెనుక వైపున ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్టల్లో చదువుతున్న విద్యార్థులతో సమావేశమైన ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు హాస్టల్లో మెనూ అమలు తీరుతెన్నులు, కల్పిస్తున్న వసతి సదుపాయాలు, విద్యా విధానం ప్రగతి తదితర కీలక అంశాలపై ఆయన విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లో సదుపాయాలన్నీ సక్రమంగా ఉన్నట్లు విద్యార్థినులు సమాధానం ఇవ్వడంతో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి మూర్తి, సివిల్ సప్లైస్ గోదాం ఇన్చార్జులు నాగమణి, ఎస్ ప్రసాదరావు, మండల ఆర్ఐ, త్రినాధరావు, తూనికలు కొలతల శాఖ అధికారిని, ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాల సంక్షేమ అధికారులు, మండల పౌర డిపో డీలర్ల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు చిట్టిబాబు, అప్పలనాయుడు సహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంహెచ్‌పీవీ వైరస్ కలకలం స్టాక్ మార్కెట్లు క్రాష్ రూ.12లక్షల కోట్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టపోయాయి. చైనాలో కొత్తగా వెలుగులోకి వచ్చిన హెచ్‌ఎంపీవీ వైరస్‌పై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటి వరకు చైనాకే పరిమితమైన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. కర్నాటక, గుజరాత్ కేసులు రికార్డయ్యాయి. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దేశీయ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లు భారీగా నష్టపోయాయి. పెట్టుబడిదారులు దాదాపు రూ.12లక్షల కోట్లకుపైగా సంపదను కోల్పోయారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. సోమవారం ఉదయం 79,281.65 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మధ్యాహ్నం సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. ఇంట్రాడేలో 79,532.67 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 77,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,258.12 పాయింట్లు తగ్గి.. 77,964.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.70 పాయింట్లు తగ్గి.. 23,616.05 వద్ద ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాటా స్టీల్, ట్రెంట్, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్ ఉన్నాయి. అయితే, అపోలో హాస్పిటల్స్, టాటా కన్స్యూమర్, టైటాన్ కంపెనీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ 4శాతం పతనమైంది. మెటల్, రియాల్టీ, ఎనర్జీ, పీఎస్‌యూ, పవర్, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి 3 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.4 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతం పడిపోయాయి.

## ఓలా స్కూటర్లపై భారీ రాయితీ

### ఎస్1-ఈ స్కూటర్‌పై రూ.26,750 డిస్కౌంట్



ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా..హెూలీ పండుగను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. హెూలీ ఫ్లాష్ సేల్‌తో ప్రారంభించిన ఈ ఆఫర్ల కింద ఎస్1 ఈ-స్కూటర్లపై రూ.26,750 తగ్గింపునిస్తున్నది. అలాగే ఎస్1 ఎక్స్‌(జనరేషన్ 2)పై రూ.22 వేలు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. దీంతో ఈ రెండు మాడళ్ల ప్రారంభ ధరలు రూ.89,999, రూ.82,999కి దిగివచ్చాయి. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 17 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. దీంతోపాటు మిగతా ఎస్1 స్కూటర్లపై కూడా రూ.25 వేల డిస్కౌంట్ ఇస్తున్నది. ప్రస్తుతం సంస్థ మూడు రకాల స్కూటర్లను విక్రయిస్తుండగా, ఇవి రూ.69,999 నుంచి రూ.1,79,999 ధరల శ్రేణిలో లభిస్తున్నాయి. వీటితోపాటు కొత్తగా ఓలా స్కూటర్లను కొనుగోలు చేసిన వారికి రూ10,500 వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో రూ.2,999 విలువైన మూవ్ ఆపరేటింగ్ సిస్టమ్, రూ.14,999 విలువైన వారెంటీని రూ.7, 499కి అందిస్తున్నది. వీటిలో ఎస్1 ప్రోం మాడల్ రూ.1,59,999 నుంచి రూ.1.85 లక్షల మధ్యలో లభించనుండగా, ఎస్1 ప్రో మాడల్ రూ.1,29,999 నుంచి రూ.1,54, 999, ఎస్1 ఎక్స్ మాడల్ రూ.89,999 నుంచి రూ.1,19,999 మధ్యలో ధర నిర్ణయించింది.

## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!




బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమియం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబోతున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.

## ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో హైదరాబాదీ



హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అకిన్ అనలిటిక్స్ సీఈవో, ఫౌండర్ జానకి పులపర్తి.. ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో చోటు దక్కించుకున్నారు. కృత్రిమ మేధస్సుతో నడిచే డ్రోన్లను తయారు చేసే సంస్థకు ఆమె నాయకత్వం వహిస్తున్నారు. రక్షణ, వ్యవసాయం, ఇండస్ట్రియల్స్ రంగాల్లో పరిశోధనలు గావించారు. అలాగే 15 వేల మంది స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు డ్రోన్ల పైలెట్లుగా తీర్చిదిద్దారు.

# రాబోయేది కోతల కాలమే!

### ఇంకా తగ్గనున్న వడ్డీరేట్లు

### వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చన్న అంచనాలు

### ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆమోదయోగ్య స్థాయిలోనే

### తాజా నివేదికలో ఎస్బీఐ రిసెర్చ్ వెల్లడి




రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఇలా ఈ ఏడాది కనీసం 75 బేసిస్ పాయిట్కంట్లైనా రెపోరేటు తగ్గుతుందన్న విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నది.

**4.7 శాతానికి ద్రవ్యోల్బణం**

ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుండటం వడ్డీరేట్ల కోతలకు కలిసొస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. ఈ జనవరి-మార్చిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.9 శాతానికి తగ్గవచ్చని, మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 4.7 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) సైతం 4-4.4 శాతం శ్రేణిలోనే ఉండవచ్చంటున్నది. దీంతో ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిలోనే ద్రవ్యోల్బణం గణాంకాలుండటం వల్ల వడ్డీరేట్ల కోతలను ఇంకా ఆశించవచ్చని అంటున్నది. ఈ ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.6 శాతంగా నమోదైన సంగతి విదితమే. ఆహారోత్పత్తులు, శీతల పానీయాలు, కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకు కారణమని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది.

**బ్యాంకులపైనే ఆధారం**

ఆర్బీఐ రెపోరేటును తగ్గించినా.. దానికి అనుగుణంగా బ్యాంకులు తామిచ్చే రుణాలపై వడ్డీరేట్లను తగ్గించకపోతే రుణగ్రహీతలపై భారం అలాగే ఉంటుందని, మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరగదని నిపుణులు చెప్తున్నారు. ఆర్బీఐ కూడా ఇటీవలికాలంలో ఇదే ఆందోళనను వ్యక్తం చేస్తూ వడ్డీరేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని కస్టమర్లకు ఇవ్వాలని తరచూ సూచిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే ఈఎంఐల భారం దిగుతుంది. ఇది రియల్టీ, ఆటో, కన్జ్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సేల్స్‌ను పెంచుతుంది. మొత్తానికి వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలపై అటు రుణగ్రహీతలు, ఇటు వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు, మరోవైపు బ్యాంకులకు పెద్ద ఎత్తునే అంచనాలున్నాయని చెప్పవచ్చు.

**కోతలకు ట్రంప్ సెగ**

దేశీంగా ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్బీఐకి వడ్డీరేట్ల తగ్గింపునకు మరో అడ్డంకి ట్రంప్ రూపంలో వచ్చిపడుతున్నది. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాల పోరుకు కాలుదువ్వుతున్న అగ్రరాజ్యాధినేత.. భారత్‌పైనా వచ్చే నెల నుంచి అధిక సుంకాలు పడుతాయని హెచ్చరిస్తున్నది తెలిసిందే. ఇదే జరిగితే అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తూత్పత్తుల రేట్లు అమాంతం పెరగడం ఖాయమే.

# వామ్మో బంగారం ధర ఇంత పెరిగిందా మహిళలకు దిమ్మదిరిగే షాక్











బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది.

1 / 5

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుట్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుట్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

2 / 5

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

3 / 5

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

4 / 5

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.



# సెన్సెక్స్ 1,05,000?

### ఈ ఏడాది డిసెంబర్‌కల్లా చేరవచ్చు

### మోర్గాన్ స్టాన్లీ అంచనా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఉరుముతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లు ఒకడుగు ముందుకు, నాలుగడుగులు వెనుకకు అన్నట్టున్నాయి. భౌగోళిక-రాజకీయ ఉద్రికత్తలు ఆందోళనల్ని రేకెత్తిస్తుంటే.. మదుపరులు స్టాక్స్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. భారతీయ పరిస్థితులూ ఇందుకు మినహాయింపు కాదు. అయినప్పటికీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఈ ఏడాది ఆఖరుకల్లా లక్ష మార్కును దాటి 1,05,000 వద్దకు వెళ్తుందన్న ఓ తాజా అంచనా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నది. అవును.. మోర్గాన్ స్టాన్లీ వేసిన ఈ అంచనా ట్రేడ్ వర్గాల్లో హల్‌చల్ చేస్తున్నదిప్పుడు. ప్రస్తుతం సెన్సెక్స్ ఉన్న స్థాయితో చూసినైట్లైతే.. మోర్గాన్ స్టాన్లీ అంచనా 41 శాతం అధికం మరి. గురువారం 74వేల మార్కునూ కోల్పోయింది. ఈ క్రమంలో ఏకంగా లక్ష స్థాయిని దాటేస్తుందని మోర్గాన్ స్టాన్లీ చెప్పడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ట్రంప్ టారిఫ్ భయాలతో ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలనే చవిచూస్తున్నాయి. అప్పుడప్పుడు పెరిగినా.. ఆ తర్వాత వచ్చే నష్టాలు ఆ ఆనందాన్ని దూరం చేస్తున్నాయి. అయితే పరిస్థితులన్నీ చక్కబడుతాయన్నట్టుగా మోర్గాన్ స్టాన్లీ చెప్తున్నది. దీంతో మదుపరుల్లో కొత్త ఆశలు చిగురించే వీలుందని స్టాక్ బ్రోకర్లు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**74వేల దిగువకు సెన్సెక్స్**

రియల్టీ, ఐటీ, వాహన రంగ షేర్లలో గురువారం భారీగా విక్రయాలు జరగడంతో వరుసగా ఐదోరోజూ సూచీలు నష్టపోయాయి. 200 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ 74 వేల దిగువకు పడిపోయింది. చివరకు 73,828.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్లు కోల్పోయి 22, 397.20 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com